PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

శుభోదయ

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 67, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 27 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## జపాన్ లో కార్చిచ్చు



- ఉత్తర జపాన్ లోని ఒక పట్టణంలో నివాస ప్రాంతాల సమీపంలో అడవుల్లో కార్చిచ్చు రగులుకుంది.
- వేర్వేరు ప్రాంతాల్లో రెండు అగ్నిప్రమాదాలు జరగడం వల్ల నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అధికారులు వెల్లడించారు .

ఉత్తర జపాన్ లోని ఒక పట్టణంలో నివాస ప్రాంతాల సమీపంలో అడవుల్లో కార్చిచ్చు రగులుకుంది. వేర్వేరు ప్రాంతాల్లో రెండు అగ్నిప్రమాదాలు జరగడం వల్ల నివాసితులు మిగతా 2లో

## అంతర్జాతీయ స్థిరత్వానికి ఇరాన్ నుంచి ముప్పు, అందుకే ప్రమాదకర మిషన్ చేపట్టాం

- హర్మూజ్ జలసంధి వద్ద నౌకల రాకపోకలపై దిగ్బంధం కొనసాగుతుందని వెల్లడి



- జలసంధిపై నియంత్రణ మరింతకాలం పొడిగిస్తామన్న పీట్ హెగ్సెత్
- టెహ్రాన్ సముద్రపు దొంగల ముఠాలా ప్రవర్తిస్తుందని ఆగ్రహం

అంతర్జాతీయ స్థిరత్వానికి ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉందని, ఆ ప్రమాదాన్ని తొలగించడానికే తాము సాహసోపేతమైన, ప్రమాదకర మిషన్‌ను చేపట్టామని అమెరికా రక్షణ శాఖ మంత్రి మిగతా 2లో

## అమెరికాతో ప్రత్యక్ష చర్చలు లేవు.. పాక్ ద్వారానే మా వైఖరి చెబుతాం


- అమెరికా, ఇరాన్ మధ్య చర్చల కోసం రంగంలోకి పాకిస్థాన్




- అమెరికా ప్రతినిధులను ప్రత్యక్షంగా కలిసేది లేదని స్పష్టం చేసిన ఇరాన్
- ఇరాన్ నుంచి కీలక ప్రతిపాదన రాబోతోందన్న డొనాల్డ్ ట్రంప్

అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలను తగ్గించి, నిలిచిపోయిన శాంతి చర్చలను పునరుద్ధరించేందుకు దౌత్య ప్రయత్నాలు మళ్లీ ఊపందుకున్నాయి. మిగతా 2లో

## చంద్రబాబు డర్టీ పొలిటీషియన్.. కేసీఆర్ ఆ మాట ఎప్పుడో చెప్పారు



- ఏపీ సీఎం చంద్రబాబు డర్టీ పొలిటిషియన్ అని, కేసీఆర్ ఆ మాట ఎప్పుడో చెప్పారని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు.
- ఏపీ మద్యం వ్యవహారంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో 13 గంటలపాటు ఈడీ సోదాలు జరిగాయి.
- జూలైలో పార్టీ ప్రకటించి మళ్లీ రాజకీయాల్లోకి వస్తానని వెల్లడించారు.

ఏపీ సీఎం చంద్రబాబు డర్టీ పొలిటిషియన్ అని, కేసీఆర్ ఆ మాట ఎప్పుడో చెప్పారని మిగతా 2లో

### ఎక్కడ సమస్య తలెత్తిందో వెంటనే

# గుర్తించి పరిష్కరించండి

- ఇంధన కొరతపై సీఎం చంద్రబాబు సీరియస్
- ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు రూ.11 కోట్ల బడ్జెట్
- 50 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగుకు యాక్షన్ ప్లాన్
- హెక్టారుకు తగ్గిన సగటు యూరియా వినియోగం
- ఈ ఏడాది 11 లక్షల హెక్టార్లలో ప్రకృతి సాగు

- ★250 ఎకరాల్లో కోకో సిటీ
- -ఎక్స్‌పీరియన్స్ సెంటర్
- ★రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇంధన కొరత కారణంగా పెట్రోల్, డీజిల్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యవసర సమీక్ష నిర్వహించారు.
- ★పలుచోట్ల పెట్రోల్ బంకులు మూతపడటం, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడం, రైతులు వ్యవసాయ పనులకు అవసరమైన డీజిల్ కోసం ఆందోళన చెందడం వంటి అంశాలపై సీఎం అధికారులతో విస్తృతంగా చర్చించారు.
- ★ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో డీజిల్ కొరత ప్రభావం ఎక్కువగా కనిపిస్తోందని అధికారులు సీఎంకు వివరించారు.
- ★సాగునీటి పంపులు, ట్రాక్టర్లు, కోత యంత్రాలు వంటి వ్యవసాయ పరికరాల వినియోగం డీజిల్‌పై ఆధారపడటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.
- ★అదే సమయంలో పట్టణ ప్రాంతాల్లో కూడా పెట్రోల్ బంకుల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్నాయని, కొన్నిచోట్ల బంకులు పూర్తిగా మూసివేయబడిన పరిస్థితి ఉందని సీఎం దృష్టికి తీసుకువచ్చారు.ఈ పరిస్థితిని సీఎం చంద్రబాబు అత్యంత గంభీరంగా తీసుకున్నారు.



రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇంధన కొరత కారణంగా పెట్రోల్, డీజిల్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యవసర సమీక్ష నిర్వహించారు. పలుచోట్ల పెట్రోల్ బంకులు మూతపడటం, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడం, రైతులు వ్యవసాయ పనులకు అవసరమైన డీజిల్ కోసం ఆందోళన చెందడం వంటి అంశాలపై సీఎం అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో డీజిల్ కొరత ప్రభావం ఎక్కువగా కనిపిస్తోందని అధికారులు సీఎంకు వివరించారు. సాగునీటి పంపులు, ట్రాక్టర్లు, కోత యంత్రాలు వంటి వ్యవసాయ పరికరాల మిగతా 2లో

## పెద్ద దస్తగిరి హత్య వెనుక ఎవరున్నా వదలం.. మంత్రి వార్నింగ్



- జగన్ కనుసన్నల్లోనే దస్తగిరి హత్య: మంత్రి రాంప్రసాద్ సంచలన ఆరోపణలు
- కడప జిల్లా పులివెందులకు చెందిన వైసీపీ నేత పెద్దదస్తగరి హత్యపై రాజకీయ దుమారం చెలరేగింది.
- ఈ కేసులో ఆ పార్టీకి చెందిన వ్యక్తి పేరు వెలుగులోకి రావడంతో వైసీపీనేతలపై విమర్శల వర్షం కురుస్తోంది.


కడప జిల్లా పులివెందులకు చెందిన వైసీపీ నేత పెద్దదస్తగరి హత్యపై రాజకీయ దుమారం చెలరేగింది.ఈ కేసులో ఆ పార్టీకి చెందిన వ్యక్తి పేరు వెలుగులోకి రావడంతో వైసీపీనేతలపై మిగతా 2లో

### బలహీన వర్గాల అభ్యున్నతికి

# కూటమి ప్రభుత్వం పెద్దపీట

**సీఎం చంద్రబాబు గుండె చప్పుడు బీసీలు**

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- బీసీలకిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం
- గత ప్రభుత్వంలో బీసీలపై వేధింపులు
- కూటమి రాకతో బీసీలకు మంచి రోజులు
- బీసీ రక్షణ చట్టానికి తుదిరూపు తీసుకొస్తున్నాం : మంత్ర సవిత
- తాడేపల్లిలో రాష్ట్ర స్థాయి బీసీ సాధికార సమితి కన్వీనర్ల సమావేశం



సీఎం చంద్రబాబునాయుడు గుండె చప్పుడు బీసీలేనని, వారి అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ మిగతా 2లో

## వచ్చే నెలలో ఈ మూడు చోట్లా ఉండేది బీజేపీ ప్రభుత్వాలే



- అంగ.. వంగ.. కళింగ..!
- అందుకే పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు: అమిత్‌షా
- బెంగాల్‌లో మొదటి విడత ఓటింగ్ సరళిని చూస్తే ప్రజలు మార్పును కోరుకుంటున్నట్లు స్పష్టమవుతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు

కోల్‌కతా: బెంగాల్‌లో మొదటి విడత ఓటింగ్ సరళిని చూస్తే ప్రజలు మార్పును కోరుకుంటున్నట్లు మిగతా 2లో

## దేశంలో తొలి ప్రైవేట్ రాకెట్.. విక్రమ్-1 ను జెండా ఊపి ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**స్కై రూట్ ఏరో స్పేస్ కార్యక్రమంలో సీఎం రేవంత్**

- దేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ విక్రమ్-1 తదుపరి ప్రయోగానికి సిద్ధమైంది. స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన ఈ రాకెట్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం కు తరలించేందుకు హైదరాబాద్ మార్క్స్ క్యూ క్యాంపస్ నుంచి సీఎం రేవంత్ జెండా ఊపి ప్రారంభించారు.
- శంషాబాద్ లోని జీఎంఆర్ ఏరో స్పేస్ పార్క్ లో ఇవాళ విక్రం 1 రాకెట్ ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.




దేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ విక్రమ్-1 తదుపరి ప్రయోగానికి సిద్ధమైంది. స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన ఈ రాకెట్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం కు తరలించేందుకు హైదరాబాద్ మార్క్స్ క్యూ క్యాంపస్ నుంచి సీఎం రేవంత్ జెండా ఊపి ప్రారంభించారు.శంషాబాద్ లోని జీఎంఆర్ ఏరో స్పేస్ పార్క్ లో మిగతా 2లో

## జూన్ నాటికి అనకాపల్లి వరకు పోలవరం జలాలు



- ఉత్తరాంధ్ర నీటి సమస్యలు తీర్చడంలో గోదావరి జలాలు అత్యంత కీలకమన్న నిమ్మల
- జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జల్లాలు తరలించాలని సీఎం ఆదేశించారని వెల్లడి
- పనుల్లో జాప్యాన్ని సహించేది లేదని ఏజెన్సీలకు వార్నింగ్

ఉత్తరాంధ్ర జిల్లాల సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలను తీర్చడంలో గోదావరి జలాలు మిగతా 2లో

### వైయస్సార్‌సీపీ గొడ్డలి పార్టీ అయితే

# మీది కత్తుల పార్టీనా?

- జగన్‌గారిని తిట్టడమేనా మంత్రుల పని?
- అందుకేనా ఆ మహిళా మంత్రులకు పదవి?
- మావిగన్ నుంచి డైవర్షన్ కోసం నిందలు, విమర్శలు

- ➤గత రెండు రోజులుగా ఇద్దరు మహిళా మంత్రులు జగన్‌పై అవాకులు, చవాకులు పేలుతూ పిచ్చి విమర్శలు చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ➤రాజధానిగా మావిగన్‌ను జగన్‌గారు సూచిస్తే, దాన్ని తప్పు బట్టలేక, ఆయనకు సమాధానం చెప్పలేక, డైవర్షన్ కోసం గత నాలుగైదు రోజుల నుంచి వరసగా మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, పిచ్చి విమర్శలు చేస్తున్నారు.
- ➤ప్రతిపక్షం ప్రశ్నిస్తే.. మొదట ఎల్లోమీడియాలో కథనాలు వేస్తారు. తర్వాత పోలీసులు విచారణ పేరుతో వస్తారు. వెంటనే అదే స్క్రిప్ట్ పట్టుకుని మంత్రులు మీడియా ముందు చదవడం మొదలుపెడతారు.



వైయస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని తిట్టడానికే మంత్రి పదవులు ఇచ్చారా అంటూ మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్ప-శ్రీవాణి మహిళా మంత్రులు సంధ్యారాణి, సవితలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత రెండు రోజులుగా ఇద్దరు మహిళా మంత్రులు జగన్‌పై అవాకులు, చవాకులు పేలుతూ పిచ్చి విమర్శలు చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి వ్యక్తిగత దూషణలకే పరిమితం కావడం మిగతా 2లో

## గవర్నర్ అబ్దుల్ నజీర్ త్వరగా కోలుకోవాలి: వైఎస్ జగన్



- ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ అస్వస్థతకు గురికావడంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్పందించారు.
- గవర్నర్ అనారోగ్యానికి గురయ్యారన్న వార్త బాధ కలిగించిందని అన్నారు.
- ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ అస్వస్థతకు గురికావడంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మిగతా 2లో

# జపాన్ లో కార్చిచ్చు

తీవ్ర ఇబ్బందులు పడ్డారని అధికారులు శుక్రవారం వెల్లడించారు . దాదాపు మూడు వేల మందిని ఆ ప్రదేశం నుంచి సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు . ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే .. బుధవారం మధ్యాహ్నం ఇవాటే ప్రిఫెక్చర్‌లోని ఒక పర్వత ప్రాంతంలో మంటలు చెలరేగాయి . ఆ తర్వాత సుమారు రెండు గంటల తర్వాత దాదాపు 10 కిలోమీటర్ల (6.2 మైళ్ల ) దూరంలో ఉన్న ఒట్సుచి పట్టణం సమీపంలో మరో అగ్నిప్రమాదం సంభవించింది . అయితే అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నటికీ శ్రుకవారం రోజుకి కూడా ఇంకా అదుపులోకి రాలేదని ప్రభుత్వ ప్రసార సంస్థ ఎన్ హెచ్ కె తెలిపింది .కాగా, ఈ అగ్నిప్రమాదాల వల్ల సుమారు 2,905 ఎకరాలకు పైగా ఉన్న వన్యజాతి నాశనమైంది. 1,541 కుటుంబాలు, 3,233 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వీరందరిని అగ్నిమాపక సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఒక గృహంతోపాటు, ఏడు భవనాలకు మంటలు అలుముకున్నాయి. 2025 తర్వాత ఇదే అతిపెద్ద అగ్నిప్రమాదమని అధికారులు వెల్లడించారు. 2025లో ఒఫునాటోలో జరిగిన అగ్నిప్రమాదానికి సుమారు 3,370 హెక్టార్లలోని వృక్ష సంపద ఆహుతైంది.

# అంతర్జాతీయ స్థిరత్వానికి ఇరాన్ నుంచి ముప్పు, అందుకే ప్రమాదకర మిషన్ చేపట్టాం

పీట్ హెగ్సెత్ అన్నారు. హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకల రాకపోకలపై అమెరికా దిగ్బంధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, ఈ జలసంధిపై నియంత్రణను మరింతకాలం పొడిగిస్తామని స్పష్టం చేశారు.హర్మూజ్ జలసంధి వద్ద అమెరికా నేవీ దిగ్బంధనాన్ని ఆయన ఉక్కు కవచంతో పోల్చారు. ఇది శాశ్వత నిర్బంధంగా కొనసాగే అవకాశం ఉందని అన్నారు. ఇరాన్ తన అణ్వాయుధాల తయారీని విడనాడే వరకు ఆ దేశంపై ఒత్తిడి ఉంటుందని అన్నారు. తమ అనుమతి లేకుండా హర్మూజ్ జలసంధిని ఏ రవాణా నౌక దాటదని హెచ్చరించారు. జలసంధిలో నౌకలపై దాడులు చేస్తూ టెహ్రాన్ సముద్రపు దొంగల ముఠాలా ప్రవర్తిస్తోందని ఆరోపించారు.ఇరాన్ సముద్ర భద్రతను అస్థిరపరుస్తోందని విమర్శించారు. తమ దిగ్బంధనం గల్ఫ్ దాటి విస్తరిస్తోందని తెలిపారు. అంతర్జాతీయ వాణిజ్యాన్ని కాపాడేందుకు తాము ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటామని అన్నారు. ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్ పరోక్ష చర్చలకు సిద్ధమైన సమయంలో హెగ్సెత్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# అమెరికాతో ప్రత్యక్ష చర్చలు లేవు.. పాక్ ద్వారానే మా వైఖరి చెబుతాం

ఈసారి కూడా పాకిస్థాన్ మధ్యవర్తిగా కీలక పాత్ర పోషిస్తోంది. ఇందులో భాగంగా ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం శుక్రవారం ఇస్లామాబాద్ చేరుకుంది. అయితే, ఈ పర్యటనలో అమెరికాతో ఎలాంటి ప్రత్యక్ష చర్చలు ఉండబోవని ఇరాన్ ముందుగానే స్పష్టం చేసింది. పాకిస్థాన్ ద్వారా తమ ఆందోళనలను, వైఖరిని పరోక్షంగా వాషింగ్టన్‌కు తెలియజేస్తామని పేర్కొంది.ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయీ మాట్లాడుతూ.. అమెరికా ప్రారంభించిన దురాక్రమణ యుద్ధానికి ముగింపు పలికి, ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించే లక్ష్యంతో పాకిస్థాన్ చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలలో భాగంగా తాము ఇస్లామాబాద్‌లో పర్యటిస్తున్నామని తెలిపారు. ఇరాన్ ప్రతినిధుల బృందం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తో సమావేశం కానుంది. మరోవైపు ఈ చర్చల్లో పాల్గొనేందుకు అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్ కూడా ఇస్లామాబాద్ రానున్నారు. పాకిస్థాన్ ఈ చర్చలకు వేదికగా నిలుస్తోందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ధృవీకరించారు.ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, తమ డిమాండ్లను నెరవేర్చేందుకు ఇరాన్ ఒక ప్రతిపాదనను సిద్ధం చేస్తోందని అన్నారు. "వారు ఒక ఆఫర్ ఇస్తున్నారు, దానిని మనం చూడాలి" అని రాయిటర్స్‌తో మాట్లాడుతూ ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, ఒప్పందంలో భాగంగా ఇరాన్ తన యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని పూర్తిగా వదులుకోవాలని, హర్మూజ్ జలసంధి గుండా చమురు నౌకల స్వేచ్ఛా రవాణాకు హామీ ఇవ్వాలని ఆయన పునరుద్ఘాటించారు.

# చంద్రబాబు డర్టీ పొలిటీషియన్.. కేసీఆర్ ఆ మాట ఎప్పుడో చెప్పారు

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. ఏపీ మద్యం వ్యవహారంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో 13 గంటలపాటు ఈడీ సోదాలు జరిగాయి. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జూలైలో పార్టీ ప్రకటించి మళ్లీ రాజకీయాల్లోకి వస్తానని వెల్లడించారు.మీడియా రంగంలోకి వచ్చి చంద్రబాబు అవినీతిని ఎండగడుతానని పేర్కొన్నారు. చంద్రబాబు నెలకు రూ.5వేల కోట్లు సంపాదిస్తున్నారని, ఏడాదికి వేల కోట్లను విదేశాల్లో దాచుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబు ఇంట్లోనే ఈడీ సోదాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పెద్ద దస్తగిరి హత్య వెనుక ఎవరున్నా వదలం.. మంత్రి వార్నింగ్

విమర్శల వర్షం కురుస్తోంది. ప్రధానం తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇదే తరహాలోనే వైఎస్ వివేకానందారెడ్డిని కూడా హత్య చేశారని ఆరోపిస్తున్నారు.తాజాగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేత పెద్దదస్తగిరి హత్య ఉదంతాన్ని గుర్తుచేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ కనుసన్నల్లోనే దస్తగిరి హత్య జరిగిందని వ్యాఖ్యానించారు. అంతేకాదు దస్తగిరి హత్య సమయంలో జగన్ కడప జిల్లాలోనే ఉన్నారని ఆరోపించారు. పెద్ద దస్తగిరిని హత్య చేసింది వైసీపీ నేతలేనని చెప్పారు. ప్రస్తుతం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని, నిందితులను వదిలిపెట్టేది లేదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కనుసన్నల్లోనే పెద్ద దస్తగిరి హత్య జరిగిందని ఆరోపించారు. జగన్ కనుసన్నల్లో జరిగిన మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యను చంద్రబాబు మీదకు నెట్టే యత్నం చేశారని విమర్శించారు. అలాగే, పెద్ద దస్తగిరి హత్యను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు (శనివారం) అమరావతి వేదికగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.నేర సామ్రాజ్యంతో సంబంధం ఉన్న నాయకుడు అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా తన నైజాన్ని వీడరని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు. జగన్ అధికారం కోల్పోయి రెండేళ్లవుతున్నా తన పంథాను ఇంకా మార్చుకోవట్లేదని ఆగ్రహించారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నేర సామ్రాజ్యాలు స్థాపించి వాటిని ముందుకు తీసుకెళ్లడం జగన్‌కే సాధ్యమని సెటైర్లు గుప్పించారు. పెద్ద దస్తగిరి రవీంద్రనాథ్ రెడ్డి బినామీ నా కాదా? అని ప్రశ్నించారు. బినామీ డాక్యుమెంట్లు బట్టబయలైనా ఇంకా బుకాయించి వైసీపీ నేతలు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.పెద్ద దస్తగిరి హత్య వెనుక ఎవరున్నా వదలబోమని మంత్రి హెచ్చరించారు. ఆయన హత్యతో రేపు తమ పరిస్థితి ఏంటనే భయం కడప వైసీపీ నేతల్లో మొదలైందని చెప్పుకొచ్చారు. జగన్‌లో నీతి, నిజాయితీ, చిత్తశుద్ధి ఏ కొంచెం ఉన్నా వెంటనే అనంతబాబుతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. అనంతబాబు తప్పు చేయలేదని జగన్ భావిస్తే.. ఆయనతో రాజీనామా చేయించి మళ్లీ నిలబెట్టి గెలిపించుకునే శక్తి జగన్‌కు ఉందా? అని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు.

# జూన్ నాటికి అనకాపల్లి వరకు పోలవరం జలాలు

అత్యంత కీలకమని, ఈ నీటిని తరలించేందుకు పోలవరం ఎడమ కాలువే ప్రధాన ఆధారమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. జూన్ నాటికి మొదటి దశ పనులను పూర్తి చేసి, అనకాపల్లి వరకు గోదావరి జలాలను తరలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. కాకినాడ జిల్లా అన్నవరంలో పంపా ఆక్విడక్ట్ వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను మంత్రి ఈరోజు స్వయంగా పరిశీలించారు. ఆరెంపూడి, గవరయ్య కోనేరు గ్రామాల సమీపంలో నేషనల్ హైవే క్రాసింగ్ వద్ద జరుగుతున్న వంతెనల నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఆయన, అనంతరం తుని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పనుల్లో జాప్యాన్ని ఏమాత్రం సహించేది లేదని ఏజెన్సీలను హెచ్చరించారు. ముఖ్యంగా హైవే క్రాసింగ్ వద్ద వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి ఎద్దడి లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరం ఎడమ కాలువ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి ఆరోపించారు. జగన్ ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రజలపై కక్ష గట్టి పనులను ప్రీ-క్లోజర్ చేసిందని, కాలువ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుంచి 8,122 క్యూసెక్కులకు తగ్గించి ప్రాంతీయ ప్రయోజనాలకు గండికొట్టారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్టును, రెండో ప్రాధాన్యతగా ఈ ఎడమ కాలువను సందర్శించారని గుర్తుచేశారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్ త్వరగా కోలుకోవాలి: వైఎస్ జగన్

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్పందించారు. గవర్నర్ అనారోగ్యానికి గురయ్యారన్న వార్త బాధ కలిగించిందని అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని వైఎస్ జగన్ పేర్కొన్నారు. కాగా, అబ్దుల్ నజీర్ కడుపు నొప్పితో బాధపడడంతో శనివారం తెల్లవారుజామున మణిపాల్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్టు తెలుస్తోంది. అబ్దుల్ నజీర్ శుక్రవారం బెంగళూరు నుంచి విజయవాడకు రావాల్సి ఉండగా అర్ధరాత్రి 12 గంటలకు బెంగళూరు నుంచి రావాల్సిన గవర్నర్ విమానం ఆలస్యమైంది. అర్ధరాత్రి గంటలకు గవర్నర్ విజయవాడ చేరుకున్నారు. ఆ తర్వాత శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు అబ్దుల్ నజీర్ కడుపులో నొప్పి బాధపడ్డారు. ఆసుపత్రిలో వైద్యులు ఆయనకు చికిత్స అందించారు.

# ఎక్కడ సమస్య తలెత్తిందో వెంటనే గుర్తించి పరిష్కరించండి

వినియోగం డీజిల్‌పై ఆధారపడటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. అదే సమయంలో పట్టణ ప్రాంతాల్లో కూడా పెట్రోల్ బంకుల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్నాయని, కొన్నిచోట్ల బంకులు పూర్తిగా మూసివేయబడిన పరిస్థితి ఉందని సీఎం దృష్టికి తీసుకువచ్చారు.ఈ పరిస్థితిని సీఎం చంద్రబాబు అత్యంత గంభీరంగా తీసుకున్నారు. ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి ఏ మాత్రం అంగీకారయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఇంధన సరఫరా వ్యవస్థలో ఎక్కడ సమస్య తలెత్తిందో వెంటనే గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా సీఎస్, పౌర సరఫరాల శాఖ అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోకుండా ఆయిల్ కంపెనీలతో వెంటనే సమన్వయం చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న నిల్వలు, అవసరమైన అదనపు సరఫరా, రవాణా సమస్యలు వంటి అంశాలను గంట గంటకూ పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా జిల్లా కలెక్టర్లు కూడా ప్రత్యక్షంగా పరిస్థితిని పరిశీలించాలని సూచించారు.వాహనదారులు, రైతులు మాత్రమే కాదు, రవాణా రంగం, సరుకు రవాణా, ప్రజా రవాణా సేవలపై కూడా ఈ ప్రభావం పడే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అందుకే సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో అనవసర భయాందోళనలు లేకుండా సరైన సమాచారం అందించాలని అధికారులను కోరారు.రాష్ట్రంలో ఇంధన కొరత త్వరలోనే పూర్తిగా నివారించబడుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని అధికారులు తెలిపారు. సీఎం చంద్రబాబు స్వయంగా సమీక్ష నిర్వహించడంతో సమస్య పరిష్కారానికి వేగం పెరిగే అవకాశముందని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏపీఎంఆర్‌సీఎల్)కు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ రూ.11 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగానూ కేటాయించిన ఈ నిధులను నాలుగు త్రైమాసికాల్లో అందజేస్తారు. తొలి త్రైమాసికంలో రూ. 3.85 కోట్లు, రెండో త్రైమాసికంలో రూ. 2.20 కోట్లు, మూడో త్రైమాసికంలో రూ. 2.20 కోట్లు, నాలుగో త్రైమాసికంలో రూ. 2.75 కోట్లు అందించనున్నారు.రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేలా... రైతులకు భద్రత, అధిక ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. డిమాండ్ ఉన్న పంటల్ని సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని... ఏది లాభదాయకమో దాని గురించి వివరించి చెప్పాలని సీఎం అన్నారు. అలాగే 365 రోజులు పంటలు పండించేలా చూడాలని, భూమిని భాగాలుగా విభజించి ఒకే రైతు వివిధ రకాల పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రైతులు ప్రకృతి సాగు కింద చేసే ఉత్పత్తులను సర్టిఫికేషన్‌తో విక్రయించేలా చర్యలు చేపట్టాలని, దీంతో ఆయా ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందని అధికారులతో సీఎం చెప్పారు. రాష్ట్రంలో గతేడాది రబీలో హెక్టారుకు యూరియా వినియోగం తగ్గడం శుభపరిణామమని అన్నారు. రైతు బజార్ల నుంచి డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని, దీని కోసం ఏదైనా ఏజెన్సీ సేవలు వినియోగించుకునేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా చేసేందుకు క్లస్టర్ల వారీగా అభివృద్ధి కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రపంచంలోనే తొలిసారిగా కోకో పంటకు సంబంధించి 'కోకో సిటీ' ఏర్పాటు చేస్తున్నామని... కోకో సిటీ ఔత్సాహిక రైతులకు ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా ఉండాలని అధికారులకు సీఎం సూచించారు. 250 ఎకరాల్లో దీనిని ఏర్పాటు చేసేందుకు సరైన ప్రాంతాన్ని ఎంపిక చేయాలని ఆదేశించారు. అరకు ఏజెన్సీలో కుంకుమ పువ్వు సాగును మరింత విస్తరించేలా, మంచి నాణ్యమైన దిగుబడులు వచ్చేలా అధ్యయనం జరపాలన్నారు. ఏపీ మష్రూమ్ మిషన్ 2026-2031 కింద ఏడాదికి లక్ష మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించాలని సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. అనంతపురంలో ప్రయోగాత్మకంగా సాగు చేస్తున్న ఆపిల్, పండ్లు రుచికరంగా ఉన్నాయని, వాతావరణం కూడా అనుకూలించిందని అధికారులు చెప్పగా, మరింత విస్తీర్ణంలో సాగు జరిపేలా అక్కడ వాతావరణాన్ని అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే అవకాడో, అంజీర్, పనస, జామ, మిరియాల సాగును పెంచేలా దృష్టి పెట్టాలని నిర్దేశించారు. అంజీర్ వంటి పండ్లను డ్రైఫ్రూట్‌గా మార్చి వాటి విలువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో మొత్తం 50 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. బీపీఎల్‌కు దిగువన ఉన్న రైతు కుటుంబాలకు అనుబంధంగా డెయిరీ, లైవ్ స్టాక్ ద్వారా అదనపు ఆదాయం పొందేలా సహకారం అందిచాల్సి ఉందని సీఎం అన్నారు. దీనికి ప్రభుత్వం నుంచి సాయం అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు.

8 లక్షలు దాటిన ఫార్మర్ యాప్ రిజిస్ట్రేషన్లు

రాష్ట్రమంతా క్రాప్ సర్వే చేస్తున్నామని... సాగవుతున్న పంటలు, అక్కడ జలవనరుల వివరాలు నమోదు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఫార్మర్ యాప్‌తో రాష్ట్రంలో రైతులు, భూ విస్తీర్ణం, భూసార పరీక్షలు, యూరియా-పురుగుమందులు-విత్తనాల వినియోగం వివరాలు, ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలు వంటి సమాచారం అంతా యాప్‌లో పొందుపరిచామని అధికారులు వివరించారు. ఆ ఏరియాలో భూగర్భ జలాలు, సమీప జలవనరుల వివరాలు ఉంటాయని, ఏ పంటలు రైతులు వేసుకుంటారనే దానిబట్టి అక్కడ వాతావరణ సమాచారం, యూరియా, విత్తనాలు అవసరాలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఫార్మర్ యాప్ రిజిస్ట్రేషన్లు ఇప్పటివరకు 8 లక్షల మంది రైతులు చేసుకున్నారని అధికారులు వివరించగా, రిజిస్ట్రేషన్‌తో పాటు దానిని ఎంతమంది రైతులు వినియోగించి లబ్ధి పొందుతున్నారనేది ముఖ్యమని సీఎం అన్నారు. రైతన్నా మీకోసం ఫేజ్ 1లో 48.73 లక్షల కుటుంబాలు, ఫేజ్ 2లో 46.21 లక్షల రైతు కుటుంబాలకు పంచ సూత్రాలపై అవగాహన కల్పించామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు.ఈ ఏడాది నైరుతి రుతుపవనాలతో సగటు వర్షపాతం తక్కువగా, 92 శాతమే నమోదు కావొచ్చని అధికారులు అంచనాలు వివరించారు. ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంలోని వర్షాధారిత ప్రాంతాలపై తీవ్రంగా పడే అవకాశం ఉందని, ముఖ్యంగా అనంతపురం, సత్యసాయి, కడప, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో వానలు తగ్గొచ్చన్నారు.

# వైయస్సార్‌సీపీ గొడ్డలి పార్టీ అయితే మీది కత్తుల పార్టీనా?

దురదృష్టకరమని పార్వతీపురంలో మీడియాతో మాట్లాడిన పుష్పశ్రీవాణి ఆక్షేపించారు.

ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా వ్యక్తిత్వ హననమా?:

రాజధానిగా మావిగన్‌ను జగన్‌గారు సూచిస్తే, దాన్ని తప్పు బట్టలేక, ఆయనకు సమాధానం చెప్పలేక, డైవర్షన్ కోసం గత నాలుగైదు రోజుల నుంచి వరసగా మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, పిచ్చి విమర్శలు చేస్తున్నారు. అమరావతి నిర్మాణం పేరుతో జరుగుతున్న దోపిడీపై జగన్‌గారు ప్రశ్నిస్తే, సమాధానం చెప్పకుండా ఆయన వ్యక్తిత్వ హననం కోసం ప్రయత్నిస్తున్నారు. మంత్రులు మీడియా ముందు గట్టిగా మాట్లాడితే నిజాలు అబద్ధాలు కావు.. అబద్ధాలు నిజాలు కావు.

జగన్‌ను నిందిచడమే మీ పనా?:

అమ్మా మంత్రి సంధ్యారాణి గారూ 'మావిగన్' అంటే ఏమిటో ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైంది. మీ పార్టీ వాళ్లకే అర్థం కాలేదేమో. ఎందుకంటే మంచి విషయాలు మీకు ఎక్కువ. మీ దృష్టి ఎప్పుడూ దోపిడీపైనే ఉంటుంది, ప్రజల సంక్షేమంపై కాదు. ఏ వేదిక అయినా, ఏ సందర్భం అయినాం జగన్‌గారిని నిందించడం మీ పని అయిపోయింది. పరిపాలనను పూర్తిగా గాలికి వదిలేశారు. మీరు మంత్రి అన్న విషయం కూడా మర్చిపోయి, ఒక పార్టీ కార్యకర్తలా దిగజారిపోయి వ్యక్తిగతంగా దూషిస్తున్నారు. మీ చరిత్ర ఏమిటి? మీ కుటుంబం, మీ పీఏ వ్యవహారం ఏమిటి? ఒక మహిళను వేధించిన ఘటనలో చర్యలు తీసుకోకుండా, ఫిర్యాదు చేసిన మహిళపైనే కేసులు పెట్టించి వేధించడం మీ పాలనలో జరిగింది. మీరు ఒక మహిళ అన్న విషయం కూడా మర్చిపోయారు.

తల్లి, చెల్లి, గొడ్డలి ఆరోపణలు కొత్తవి కావు:

ప్రతిపక్షం ప్రశ్నిస్తే.. మొదట ఎల్లోమీడియాలో కథనాలు వేస్తారు. తర్వాత పోలీసులు విచారణ పేరుతో వస్తారు. వెంటనే అదే స్క్రిప్ట్ పట్టుకుని మంత్రులు మీడియా ముందు చదవడం మొదలుపెడతారు. ఇదంతా ప్రజలను తప్పు దారి పట్టించేందుకు చేసే డైవర్షన్ పాలిటిక్స్. తల్లి, చెల్లి, గొడ్డలి ఆరోపణలు కొత్తవి కావు. జగన్‌గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇవే ఆరోపణలు చేశారు. ఎన్నికల ముందు, తరువాత కూడా అదే మాటలు. పాత ఆరోపణలకు కొత్త డ్రెస్ వేసి ప్రజల ముందుకు తీసుకొస్తున్నారు. మీరు ఎన్ని అవాకులు, చవాకులు పేలినాం ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసినాం ప్రజలు నమ్ముతారని అనుకుంటున్నారా?.

చంద్రబాబు తన చెల్లెళ్లకు ఎంత ఆస్తి ఇచ్చారు?:

జగన్‌గారు తన చెల్లికి ఇచ్చినంత ఆస్తి ఈ రాష్ట్రంలో ఏ సోదరుడు ఇచ్చాడో ఒక కేస్ స్టడీ చూపగలరా? మీ వద్ద ఏదైనా ఆధారం ఉంటే చెప్పండి. చంద్రబాబు గారికి కూడా చెల్లెళ్లు ఉన్నారు కదా? వాళ్లకు ఎంత ఆస్తి ఇచ్చారు? హెరిటేజ్‌లో ఎంత వాటా ఇచ్చారు? చెప్పగలరా? మేము సభ్యత, సంస్కారం పక్కన పెడితేం మీకన్నా ఎక్కువగా మాట్లాడగలం. మాకు కూడా పెద్ద నోర్లు ఉన్నాయి. కానీ మేము ఆ స్థాయికి దిగజారము.

గొడ్డలి పార్టీ అంటూ మాట్లాడుతున్నారు:

వివేకానందరెడ్డిని జగనే చంపించారు, గొడ్డలితో నరికించారు, మీ పార్టీ గొడ్డలి పార్టీ అంటూ మాట్లాడుతున్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్‌గారికి ఎలాంటి సంబంధం లేదని దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం, సీబీఐ స్పష్టం చేశాయి. అత్యున్నత న్యాయస్థానం చెప్పినా కూడా మీరు పట్టించుకోవడం లేదు. వివేకా హత్య జరిగినది మీ ప్రభుత్వంలో కాదా? మా ప్రభుత్వంలో దర్యాప్తు ముందుకు వెళ్లింది. ఇవాళ కేంద్ర ప్రభుత్వం కూడా జగన్‌కు సంబంధం లేదని చెబుతున్నా, మీరు మాత్రం అదే పాత అబద్ధపు స్క్రిప్ట్‌ను పట్టుకొని ప్రజల ముందుకు వస్తున్నారు. వివేకా హత్య కేసులో నిందితుడు దస్తగిరి లాయర్ సిద్ధార్థ లూథ్రా. లూథ్రా అంటే గుర్తుకు వచ్చేది ఎవరు? చంద్రబాబు గారే కదా? ఇదే దస్తగిరిని మీ ఎల్లోమీడియా కూర్చోబెట్టి డిబేట్లు పెట్టింది నిజం కాదా? కడపలో పెద్ద దస్తగిరి హత్య జరిగితే దాన్ని కూడా వైయస్ జగన్ గారికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు. మహిళా మంత్రులు సవిత, సంధ్యారాణిలు వైయస్ఆర్‌సీపీ నాయకులే ఈ హత్య చేశారు అని ఆరోపిస్తున్నారు. జగన్‌గారు ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నిస్తున్నారు. మీది హత్యలు చేసే పార్టీ అని మాట్లాడుతున్నారు. కానీ ఇదే పెద్ద దస్తగిరి భార్య మీడియా ముందుకు వచ్చి మా ఆయన హత్యకు వైయస్సార్‌సీపీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా చెప్పలేదా? మీరు చేసిన ఆరోపణలకు ఆమె మాటలే సమాధానం కాదా? మీకు నిజాలతో పనిలేదా? వాస్తవాలను పక్కన పెట్టి బురద జల్లడమే మీరు లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఏదైనా చెప్పడానికి సిద్ధపడుతున్నారని మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి ఆక్షేపించారు.

# బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ రక్షణ చట్టానికి తుది రూపు ఇస్తున్నామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు డెడికేటెడ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో టీడీపీ బీసీ సాధికార సమితి కన్వీనర్లు, జోనల్ కో ఆర్డినేటర్లతో మంత్రి సవిత శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బీసీ అభ్యున్నతికి కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ టీడీపీని ప్రారంభించారన్నారు. రాజ్యాధికారంలో, చట్టాల రూపకల్పనలో బీసీలకు భాగస్వామ్యం కల్పించారన్నారు. ఎందరో బీసీ రాజకీయ ఉద్దండులను టీడీపీ తీర్చిదిద్దిందన్నారు. అన్నగారి స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు బీసీలకు అన్నింటా ప్రాధాన్యమిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు గుండె చప్పుడు బీసీలన్నారు. బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రాధాన్యత కల్పించడానికే బీసీ సాధికార సమితులను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారన్నారు. ఈ సమావేశం ద్వారా ఆదరణ 3.0 పథకం అమలుపై సాధికార సమిత కన్వీనర్ల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తెలుసుకోనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

గత ప్రభుత్వంలో బీసీలను అణగదొక్కారు

గత రాక్షస ప్రభుత్వంపై బీసీ సాధికార సమితులు అలుపెరగని పోరాటం చేశారని మంత్రి సవిత కొనియాడారు. ప్రాణాలు పోతున్నా భుజాన పెట్టుకున్న పసుపు జెండాను దించలేదన్నారు. బీసీ నేత తోట చంద్రయ్య, కాకినాడ జిల్లాలో లాలం బంగారయ్య తమ ప్రాణాలు పోయినా పసుపు జెండా వదల్లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ వేయకుండా అడ్డుకున్న వైసీపీ రాక్షస మూకలను చూసి తొడగొట్టిన అంజిరెడ్డి తాత తెగువను మరిచిపోలేమన్నారు. గత ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి ప్రశ్నించిన పాపానికి బీసీలపై 26 వేలకు పైగా అక్రమ కేసులు బనాయించారన్నారు. దాడులు, హత్యలు చేశారని, బీసీల జీవనాధారాలను సైతం వదలకుండా ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ. 75,760 కోట్లకు పైగా నిధులను దారి మళ్లించారన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి కుదించి... బీసీలను 16 వేలకు పైగా పదవులకు దూరం చేశారన్నారు. ఆదరణ పథకాన్ని నిలిపేసి... బీసీ కుల వృత్తులను నిర్వీర్యం చేశారన్నారు.

త్వరలో బీసీ రక్షణ చట్టానికి తుదిరూపు

సీఎం చంద్రబాబు రాకతోనే బీసీలకు పూర్వవైభవం వచ్చిందని మంత్రి సవిత తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నామన్నారు. బీసీ రక్షణ చట్టానికి తుది రూపు ఇస్తున్నామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కృషి చేస్తున్నామని, దీనిలో భాగంగా మాజీ ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏక సభ్య డెడికేటెడ్ కమిటీని నియమించామని వెల్లడించారు. చట్ట సభల్లోనూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపామని తెలిపారు. టీడీపీలోనే కార్యకర్తకు గౌరవం దక్కుతోందన్నారు. కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చూసుకుంటున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా గతంలో ఎన్నడూ అమలు చేయాలని పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# దేశంలో తొలి ప్రైవేట్ రాకెట్.. విక్రమ్-1 ను జెండా ఊపి ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

ఇవాళ విక్రం 1 రాకెట్ ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఫ్రాన్స్ కు చెందిన సాఫ్రన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ సేవలను ఇప్పటికే ఇక్కడ ప్రారంభించగా ఇందులో విక్రం-1 రాకెట్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఎరో స్పేస్ పార్క్ కు సంధించి అక్కడి అధికారులను సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. విక్రమ్ 1 రాకెట్ ప్రీ ఫ్లైట్ పరీక్షలన్నీ పూర్తి చేసుకుని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ కు చేరుకోనుంది. ప్రైవేట్ రంగంలో భారత అంతరిక్ష రంగానికి ఇది కీలక మైలురాయిగా నిపుణులు భావిస్తున్నారు.శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరోస్పేస్ పార్క్‌లో స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీకి చెందిన విక్రం-1 రాకెట్ ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. దీనిలో భాగంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'ఆనంద్ మహీంద్రా బోర్డు చైర్మన్‌గా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఏరో స్పేస్ విభాగం లో కూడా స్కిల్ యూనివర్సిటీ సేవలను వినియోగించుకోవాలి. ఏరో స్పేస్ రంగానికి కావాల్సిన మనవరులను యూనివర్సిటీ ద్వారా అందిస్తాం. స్కిల్స్ కు సంబంధించిన అన్ని విభాగాలను స్కిల్స్ యూనివర్సిటీ పరిధి లోకి తీసుకువస్తాం. స్కిల్స్ యూనివర్సిటీ ని అద్భుతం గా తీసుకువస్తున్నాం. మల్లేపల్లి ఏటీసీ సెంటర్ ని సందర్శించాలి. ఐటీఐలను టాటా గ్రూప్ సహకారం తో ఏటీసీలు గా మారుస్తున్నాం. సిలబస్‌ను కూడా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుస్తున్నాం. విద్యా వ్యవస్థను సమూలం గా మారుస్తున్నాం. విద్యా ప్రమాణాలతో పాటు మహులిక సదుపాయాలు పెంచబోతున్నాం. ప్రతి విద్యార్థి పైన లక్షా 8 వేల రూపాయలను ప్రభుత్వం ఖర్చు పెడుతోంది' అని పేర్కొన్నారు.శంకుస్థాపనపై ఆయన స్పందిస్తూ.. ఈ ప్రాజెక్టు వైయస్ .జగన్ ప్రభుత్వ కృషికి ఫలితమని స్పష్టం చేశారు. 2023 గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న ఒప్పందాలనే ఇప్పుడు చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నారని మండిపడ్డారు.పారిశ్రామిక వేదికను పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చేలా వాడాల్సింది పోయి, వైయస్.జగన్ పై రాజకీయ విమర్శలు చేయడం బాబు దిగజారుడుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. హత్యా రాజకీయాలకు పేటెంట్ హక్కు ఉన్న చంద్రబాబు, నేడు వైయస్. జగన్ వ్యక్తిత్వ హననానికి దిగడం విడ్డూరంగా ఉందన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో ఒక్క కొత్త పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయిన చంద్రబాబు, జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' అభివృద్ధిపై ఫోబియాతో మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ మానుకుని ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లాలో శంకుస్థాపన చేసిన రెన్యూ సోలార్ సంస్థ క్రెడిట్ పూర్తిగా వైయస్ జగన్ దే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఇప్పటి వరకు వారి పేరుమీద వచ్చిన ఒక్క కంపెనీ కూడా లేదు. రెండేళ్ల పదవీ కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఒక్క పరిశ్రమ కూడా లేదు.

# వచ్చే నెలలో ఈ మూడు చోట్లా ఉండేది బీజేపీ ప్రభుత్వాలే

స్పష్టమవుతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ప్రాచీన సామ్రాజ్యాలు, ప్రస్తుత తూర్పు భారత రాష్ట్రాలైన అంగ(బిహార్), వంగ(బెంగాల్), కళింగ(ఒడిశా)ల్లో వచ్చే నెలలో ఉండేది బీజేపీ ప్రభుత్వాలేనని ఆయన ప్రకటించారు. కోల్‌కతాలో శుక్రవారం మంత్రి అమిత్ షా మీడియాతో మాట్లాడారు. బెంగాల్‌లో మొదటి దశలో పోలింగ్ జరిగిన 152 సీట్లకుగాను బీజేపీ 110పైగా కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 'భారీ మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటవడం ఖాయం 92 శాతం మంది ఓట్లేసి ఈసారి సునామీ సృష్టించారు. సీట్లు, మెజారిటీ ఎక్కువగానే ఉండొచ్చు'అంటూ అంచనా వేశారు.జరిగిన బెంగాల్ తొలివిడత ఎన్నికల్లో బీజేపీ భారీగా సీట్లు దక్కించుకోబోతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. పోలింగ్ జరిగిన 152 స్థానాల్లో బీజేపీ ఏకంగా 110 సీట్లను సొంతం చేసుకోబోతుందన్నారు. బెంగాల్ ప్రజలు ప్రస్తుత పాలన పట్ల విసిగిపోయారని, రాష్ట్రంలో ఖచ్చితంగా మార్పు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.ఓటర్లు ఎనలేని ఉత్సాహంతో, ఆవేశంతో పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారని అందుకే రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదయ్యిందన్నారు. ఇది అధికార పక్షానికి వ్యతిరేకంగా జరిగిన నిశ్శబ్ద విప్లవమని అభిప్రాయపడ్డారు. అయితే నిన్న (గురువారం) ప్రధాని మోదీ సైతం ఈ విధంగానే మాట్లాడారు. బెంగాల్‌లో జరిగిన భారీ ఓటింగ్ ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. మే 4 తర్వాత బెంగాల్‌లో విజయోత్సవ సభ నిర్వహిస్తామని బెంగాల్ ప్రజలకు ఝాల్‌మురీ, స్వీట్లు పంపిణీ చేస్తానని తెలిపారు. కాగా ఎన్నికల ఫలితాలు రాకముందే ఇంత భారీ స్థాయిలో సీట్లు గెలుచుకుంటామని ప్రకటించడం వెనుక బీజేపీ పక్కా వ్యూహం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వ్యాఖ్యలతో రాష్ట్రంలోని మిగిలిన విడతల ఎన్నికల ప్రచారం మరింత రసవత్తరంగా మారే అవకాశం ఉంది. కాగా బెంగాల్ తొలివిడత పోలింగ్‌లో రికార్డు స్థాయిలో ఏకంగా 92.72శాతం పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. కాగా రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు (16 వారాలు) 899 కేసులు నమోదైనట్లు చెప్పారు. కిందటేడాది ఇదే సమయంలో 1,783 కేసులు వచ్చాయన్నారు. 2030 నాటికి మలేరియా కేసులు గణనీయంగా తగ్గించేందుకు పకడ్బందీగా రూపొందించిన ప్రణాళికలకు అనుగుణంగా చర్యలు చేడుతున్నామని తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం (శనివారం-ఏప్రిల్ 25) పురస్కరించుకుని మంత్రి నేడొక ప్రకటన జారీచేశారు.రాబోయే వర్షాలు దృష్టిలో ఉంచుకుని 'ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రే' కార్యక్రమాన్ని చేబట్టబోతున్నామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇళ్లల్లోని గోడలు, పైకప్పు భాగంలో క్రిమి సంహార క మందును స్ప్రే చేయడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వీలవుతుందని వెల్లడించారు. క్రిమిసంహారక మందు కొనుగోలు, పిచికారీ, ఇతర ఖర్చుల కింద కలిపి ఏడాదికి రూ.10 కోట్ల వరకు వ్యయం చేస్తున్నామని తెలిపారు. మలేరియా జ్వరాల కేసులు అధికంగా ఉండే ముఖ్యంగా గిరిజన ప్రాంతాలైన అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పోలవరం జిల్లాల్లో 'స్ప్రే' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సదరు ప్రాంతాల భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా 'స్ప్రే' కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి చేపట్టామని తెలిపారు. ఇవి కాకుండా ఎంపికచేసిన మరో 13 జిల్లాల్లోనూ మే 15 నుంచి దశల వారీగా ప్రారంభించి, ఆగస్టు 30 నాటికి 'స్ప్రే' కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు.

## జనగణన - మన బాధ్యత హిందూపురంలో 5కే రన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



హిందూపురం, నేటి శుభోదయ ::: సెన్సస్-2027లో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఆదివారం హిందూపురం పట్టణంలో భారీ 5కే రన్ నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ వారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హిందూపూర్ పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. సభలో సెన్సస్ యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు.ఈ 5 కే రన్ గాంధీ సర్కిల్ నుండి ప్రారంభమై, పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగి తెలుగు తల్లి విగ్రహం వద్ద ముగిసింది. ప్రజలందరూ సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా తమ వివరాలను స్వచ్ఛందంగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించే భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాజెక్టులకు ఈ గణాంకాలే మూలాధారమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న తొలి దశలో ప్రతి ఇల్లు, వీధి, గ్రామ పరిధిలోని గృహాల వివరాలను నమోదు చేస్తున్నారు. 2027 ఫిబ్రవరిలో జరిగే పాపులేషన్ సెన్సస్ ద్వారా కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు, కుల గణన చేపట్టడం జరుగుతుంది.ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సెన్సస్ ప్రక్రియలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. రాబోయే 'జనాభా గణన 2027' అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జనాభా గణన ప్రాముఖ్యతను వివరించారు.జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు జనాభా గణనపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా ఎంపిక చేయడం జరిగింది.విజేతలకు ఈ కార్యక్రమంలో భాగంగా జ్ఞాపికలు (మెమెంటోలు) అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే సామాజిక అంశాలపై అవగాహన పెంచడం విశేషం అని కలెక్టర్ పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ,హిందూపూర్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఆర్డీఓ ఆనంద్ కుమార్, డిఎస్పి మహేష్,తహాశీల్దార్ వెంకటేశు,మడకశిర తహసీల్దార్ మైనుద్దీన్, ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.



## "ఘనంగా ఆర్యవైశ్య అమ్మవారి జయంతి వేడుకలు"




తాడేపల్లిగూడెం ఏప్రిల్ 26 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా ఆదివారం ఉంగుటూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. తొలిత వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి వాసవి మాత అమ్మవారి చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. అనంతరం గ్రామ దేవత చ ల్లాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆలయములో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు సంఘం నాయకులు కొత్త పుల్లేశ్వరరావు, భీమేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ నారాయణం హనుమంతరావు, ఆత్మకూరి శేఖర్, కొత్త సూర్యనారాయణ, నారాయణ నాగవరప్రసాద్, బోనగిరి పూర్ణచంద్రరావు, ప్రగళ్లపాటి చిన్న వెంకటరాజు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "పాడి పరిశ్రమ అభివృద్ధిలో పశువైద్యుల పాత్ర కీలకం : ప్రపంచ పశు వైద్య దినోత్సవంలో వక్తలు"




పెంటపాడు ఏప్రిల్ 25 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):రైతు కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిచ్చే పాడి పరిశ్రమ అభివృద్ధికి పశు వైద్యుల పాత్ర కీలకమని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఆర్.కోటి లింగరాజు అన్నారు. ప్రపంచ పశు వైద్య దినోత్సవం సందర్భంగా శనివారం పెంటపాడులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పశు వైద్యంలో వస్తున్న ఆధునిక వైద్య విధానాలను అవగాహన చేసుకుని వైద్యులు వాటిని అనుసరించాలని కోరారు. ఈ సందర్భంగా పాడి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా అవగాహన కలిగించారు. సీనియర్లు వారి అనుభవాలను పంచుకున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డాక్టర్ పి.మహేష్ వివరించారు. సభ్యులకు ఐడి కార్డులు పంపిణీ తో పాటు చిన్నారులకు లక్కీ డీప్ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు ఎల్.కె.సుధాకర్, . ఎస్ కె.జవహర్ హుస్సేన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.మహేష్ కుమార్, కార్యదర్శి డాక్టర్ కె.భార్గవి సత్య, కోశాధికారి డాక్టర్ పి.వరప్రసాద్, ఉపాధ్యక్షులు డాక్టర్ జి.రవికాంత్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ పి.సంపత్ కుమారి, పశుసంవర్ధక శాఖ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి.సుధీర్ బాబు, ఇంకా పలువురు వెటర్నరీ డాక్టర్లు, పశు సంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ కొరతతో బంకుల మూసివేతపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**- ప్యానిక్ కొనుగోళ్లతో ఒక్కసారిగా 50 శాతంపైగా పెరిగిన డిమాండ్**

**- ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం**




అమరావతి, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సరఫరా కొరతతో బంకుల మూసివేతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ముంబై నుంచి ఉదయం అమరావతికి బయలుదేరే ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఉన్నతాధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాల వారీగా ప్రస్తుత పరిస్థితిని అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 4,510 అవుట్ లెట్స్ (పెట్రోల్ బంకులు) ఉండగా పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా దాదాపు 421 బంకులు మూతపడ్డాయని తెలిపారు. సరఫరా గతం కంటే 10 శాతం పెరిగినా ప్యానిక్ కొనుగోళ్ల కారణంగా అనేక బంకుల్లో రద్దీ కనిపిస్తోందని అధికారులు తెలిపారు. సాధారణ రోజుల్లో రోజుకు 6,330 కిలో లీటర్ల పెట్రోల్, 9048 కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలు జరుగుతాయని, అయితే కొరత ఉందనే ఆందోళనతో కొనుగోళ్లు భారీగా పెరిగాయని అధికారులు తెలిపారు. శనివారం రోజు 10,345 కి.లీ పెట్రోల్, 14,156 కి.లీ డీజిల్ అమ్మకం జరిగినట్లు అధికారులు వివరించారు. సాధారణ అమ్మకం కంటే ఒక్కసారిగా 50 శాతం అమ్మకాలు పెరగడంతో బంకుల్లో నిల్వలు అయిపోతున్నాయని అధికారులు వివరించారు. ప్యానిక్ కొనుగోళ్ల కారణంగా సరఫరా పెరిగినా వినియోగదారులు అనే చోట్ల బారులు తీరి కొనుగోళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆక్వా రంగంలో డ్రమ్‌లలో కొనుగోళ్లు జరుపుతారని, వారికి పెట్రో ఉత్పత్తులు విక్రయించే విషయంలో సమస్య తలెత్తుతోందని అధికారులు తెలిపారు. దీనికి పరిష్కారం చూపేందుకు కలెక్టర్లు, ఫిషరీష్ శాఖ అధికారులు వెంటనే కార్యాచరణ అమలు చేయాలని సీఎం అధికారులను అదేశించారు. ప్రభుత్వ శాఖలు తీసుకున్న చర్యలు, సమస్య పరిష్కారంపై సాయంత్రంలోగా తనకు నివేదిక ఇవ్వాలని సీఎం అధికారులను అదేశించారు.

# ఇది మల్లెల వేళయనీ- వేసవిలో పకృతి ఇచ్చే పరిమళాలు



ఏలూరు, నేటి శుభోదయ ::: అందమైన అమ్మాయి దరహాసాన్నీ స్వచ్ఛమైన మనసునీ మరుపురాని తీపిగుర్తుల్నీ మనసు పలికే మౌనరాగాలన్నీ తొలివలపు గిలిగింతల్నీ తలపించే సుందర సుకుమార కుసుమాలే మల్లెలు. చిరుగాలుల తాకిడికి అల్లంత దూరం నుంచి తేలి వచ్చే వాటి మధురమైన పరిమళం సోకగానే ముసలి వాళ్ళలో సైతం మది సన్నాయి గీతాన్ని ఆలపిస్తుంది. మోహనరాగాల్నిపలికిస్తుంది. మధురోహాలతో పులకిస్తుంది. వలపు వానల్ని కురిపిస్తుంది. ఇక పడుచు వారి గురించి ప్రత్యేకించి చెప్పేదేముంది. అదే,మరుమల్లెల పరిమళాల గుబాళింపులోని గొప్పతనం, అందుకే. ఇది మల్లెల వేళయనీ, మల్లెపందిర నీడలోన జాబిల్లి. అని కొందర బావ కవులు కలాల నుంచి సాహితీ సౌరభాలు కురిపించి, గాయకుల గొంతుల్లో రాగాలు పలికిస్తే, మరికొందరు కవులు. మల్లియెల్లో మల్లియెల్లో మరదల పిల్లో, మల్లికా నవ మల్లికా, మల్లెపూల మారాణి. అంటూ మల్లెల సౌందర్యాన్ని ప్రేయసికి ఆపాదించి వాటి మీదున్న ప్రేమను చాటుకున్నారు.

### - వేసవి లో పకృతి వరం

వేసవి వడగాల్పులను తెస్తుందని, ఉక్కపోత ఒంటికి చిరాకు పుట్టిస్తుందని బాధపడే వారందరి కోసం ఈ మల్లెలు వరంగా మారుతుంటాయి. మండు వేసవిలో మనసును మురిపించే సాధనాలు ఇవి. పగలంతా ఎండల్లో చెమటలతో నరకం చూసే వారు సాయంత్రం అయ్యేసరికి ఆ తెల్లని పూలను, మైమరిపించే వాటి పరిమళాలను ఆస్వాదించి స్వర్గం అంటే ఇదే కదా అనుకుంటారు. అంతటి మాయ చేసే మల్లెల గుబాలింపు మార్చి, ఏప్రిల్, మే,జూన్ నెలల్లో ఉంటాయి.

### - మల్లెల అమ్మకాల జోరు

ఈ మల్లెల సాగుకు, అమ్మకాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కడియం, ఆలమూరు, ఆత్రేయపురం మండలాలు ప్రసిద్ధి. కడియపులంక అంతరాష్ట్ర పూల మార్కెట్ ద్వారా ప్రతి ఏటా ఈ మల్లెల అమ్మకాలు భారీ గానే ఉంటాయి. ఎందరికో ఉపాధినిస్తాయి. ఈ మార్కెట్ ద్వారా తెలుగు రాష్ట్రాలకు ఆర్డర్ పై మల్లెలను ఎగుమతి చేస్తుంటారు. పెళ్లిళ్ల సీజన్లో వీటిదే అగ్రస్థానం.జడలో ఓ మూరెడు మల్లెపూలు పెట్టుకుని మహిళలు చేసే సందడి అంతా ఇంతా కాదు. మొదట రాత్రికైతే మొత్తం ఈ మల్లెపూలు తోనే పడక గది అలంకరణ సాగుతుంది. ఇక బస్ స్టాపుల వద్ద ప్రయాణికులకు, వాహనదారులకు మల్లె పూల దండలు అమ్మడానికి పోటీ పడుతుంటారు. పూలకు ప్రసిద్ధి చెందిన కడియం మండలంలోని కడియపులంక నుంచి వేమగిరి జాతీయ రహదారికి ఇరువైపున ఈ పూలమ్మకాలు జోరుగా సాగుతాయి. వేసవి సెలవులకు చిన్నారులు ఈ మల్లెలు విక్రయిస్తూ డబ్బులు సంపాదన ఎలా ఉంటుందో అలవాటు చేసుకుంటారు.ప్రాథమిక బడిలో చదువుకునే ఈ బుడతలు పూల అమ్మకాలలో బేరసారాలు సాగించే తీరు ముచ్చట గొలుపిస్తుంది.

### - మల్లెల రకాలు చాలా ఉన్నాయి



మల్లెల్లో సుమారు 40 రకాలు ఉంటాయి. అయితే మన రాష్ట్రంలో అధికంగా పందిరి మల్లె, తుప్పమల్లె, జాజిమల్లి, కాగడా మల్లి, నిత్యమల్లి వంటి వాటిని విరివిగా సాగు చేస్తుంటారు. ఎంత పరిమళ భరతమైన మల్లెలకైన జీవితకాలం కొద్ది గంటలు కావడంతో రైతులకు ఒక్కొక్క సారి సేదపరిమళాలే మిగులుతాయి. మనసును మరులగొలుపే మల్లెలు కొందరికి ఆనందాన్ని మరికొందరికి అహ్లాదాన్ని కలిగించినా మొగ్గను మల్లిగా చేసే రైతులకు మాత్రం కొన్ని సందర్భాల్లో తీవ్ర నష్టాలు తెచ్చిపెడుతుంటాయి. కొద్దిసేపు గుపాలించి వాడిపోయే మల్లెలు కొన్ని సమయాల్లో సిరులపంట కురిపిస్తాయనే ఆశతో రైతులు వీటిని సాగు చేస్తుంటారు.ఒక్కోసారి కేజి రెండు నుంచి మూడు వేల రూపాయలు పలికే మల్లెలు ఒక్కసారిగా వందకు దిగువకు తగ్గిపోయి కోతకూలి రాని పరిస్థితి వస్తుంది. ఇంత భారీ వ్యత్యాసం ఏ పువ్వులకు ఉండదని చెప్పవచ్చు.

## టోల్‌గేట్ సిబ్బందిపై టీడీపీ ఎమ్మెల్యే అనుచరుల దాడి

**- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు**




అనంతపురం, నేటి శుభోదయ ::: అన్నమయ్య జిల్లాలోని గండబోయినపల్లె టోల్‌గేట్ వద్ద సిబ్బందిపై కళ్యాణదుర్గం టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అనుచరులు, గన్‌మెన్ చేసిన దాడిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకున్నా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. టోల్ గేట్ సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడిన ఎమ్మెల్యే అనుచరులపై తక్షణమే కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.- అసలేం జరిగిందంటే..టోల్ సిబ్బంది ఫిర్యాదు ప్రకారం.. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తన అనుచరులతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యలో అన్నమయ్య జిల్లా, వాల్మీకిపురం మండల పరిధిలోని మదనపల్లె-తిరుపతి జాతీయ రహదారిపై ఉన్న గండబోయినపల్లె టోల్‌ప్లాజా వద్దకు వారి వాహనాలు చేరుకున్నాయి. నిబంధనల ప్రకారం టోల్‌ప్లాజా సిబ్బంది వారిని ఆపి టోల్ ఫీజు చెల్లించాలని కోరారు. దీంతో 'ఎమ్మెల్యే వాహనాలనే ఆపుతారా? ఫీజు అడుగుతారా?' అంటూ ఆయన అనుచరులు దాడికి పాల్పడ్డారు. ఈ విషయం పై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హితవు పలికారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు కథ రచనలపై శిక్షణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ట్రస్మా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో శని , ఆదివారాల్లో స్థానిక డిఆర్సిసి భవనంలో విద్యార్థులకు కథా రచనలపై శిక్షణ నిర్వహించారు.ప్రముఖ కథకులు, సాహితీవేత్త నామిని సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన కథా కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ట్రస్మా అధ్యక్షులు గుర్రం కాంతారావు అధ్యక్షత వహించారు. ఈ నెల 25 వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి, ప్రముఖ కవి, విద్యావేత్త, ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు ప్రారంభించారు. 25 వ తేదీన జరిగిన కార్యక్రమం మొత్తం సెషన్లో నామిని సుబ్రహ్మణ్యం నాయుడు 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు కథా కార్యాలలో సృజనాత్మకంగా తమ స్వంత శైలిలో విద్యార్థులు కథలను ఎలా వ్రాయాలి అనే దానిపై నామిని సుబ్రహ్మణ్యం నాయుడు విద్యార్థులకు సూచనలు చేశారు.ఈ కార్యశాల ఉదయం గం!! 9:30 ని!! ల నుండి సా !! 4:30 ని!! ల వరకు కొనసాగింది..2 వ రోజు ఆదివారం విద్యార్థులకు వివిధ అంశాలపై కథా రచనల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 300 మంది విద్యార్థులు తమ ప్రతిభని కనబరిచారు. ఉత్తమ రచనలు చేసిన విద్యార్థులకు అతిథులు బహుమతులు, ప్రశంసా పత్రాలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ సెక్రటరీ డాక్టర్ నామోజు బాలాచారి, ప్రొఫెసర్ ప్రార్థ సారథి, ట్రస్మా రాష్ట్ర కన్వీనర్ ఐ.వి. రమణారావు , జాషువా సాహిత్య వేదిక సెక్రటరీ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా ట్రస్మా కోశాధికారి నాసరయ్య , ఖమ్మం డివిజన్ ట్రస్మా అధ్యక్షులు జాఫర్ మతీన్ , డివిజన్ సెక్రటరీ డాక్టర్ కె. సూరిబాబు , డివిజన్ కోశాధికారి మోహన్ రెడ్డి , ఖమ్మం డివిజన్ ట్రస్మా గౌరవ అధ్యక్షులు టి.వి. అప్పారావు , స్టేట్ అసోసియేటివ్ ప్రెసిడెంట్ కొండపల్లి శశిధర్ రెడ్డి, ప్రైవేట్ జూనియర్ కాలేజ్ సంఘం బాధ్యులు వీరారెడ్డి , చల్లా శేషగిరి , వివిధ పాఠశాలల కరెస్పాండెంట్ లు రవి మారుత్, శివ కృష్ణ, బి. సూర్య నారాయణ, డాక్టర్ చక్రధర్, జావేద్, చంద్రశేఖర్ రావు, సి. హెచ్.కార్తీక్, నానాజి, సదన్ లాల్, నవీన్, శ్రీనివాస్, రమేష్, ప్రదీప్, ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## "మానవసేవే గ్లోబల్ సపోర్ట్ సంస్థ లక్ష్యం చెన్న త్రికళ"




తాడేపల్లిగూడెం ఏప్రిల్ 26 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::వివిధ సమస్యలతో బాధపడుతున్న వారికి చేయూత అందించి, మానవ సేవ చేయడమే తమ లక్ష్యమని మదర్లీ గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజషన్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చెన్న త్రికళ అన్నారు. స్థానిక మహాలక్ష్మి నగర్ లో గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ సంస్థ కార్యాలయంలో ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. నిడదవోలు లో హృదయాలయం అనే పేరుతో ఉన్న ప్రత్యేక అవసరాల గల పిల్లలు, వృద్ధుల పాఠశాలలో ఆదివారం అనైరా అనే పాప పుట్టినరోజు వేడుకలను తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు.అనైరా తల్లిదండ్రులు విద్య, సుస్విత్ లు అందించిన 33,000 రూపాయల విరాళంతో అనైరా పుట్టినరోజు సందర్భంగా సేవాకార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.హృదయాలంలో 51 మంది ప్రత్యేక అవసరాలు గలవ్యక్తులునివసిస్తున్నారని,వారు ప్రస్తుతం నిత్యావసర సరుకులు, గ్యాస్, బట్టలు, ఇతర సౌకర్యాలు, సిబ్బంది, ఫిజియోథెరపీ చికిత్సల కోసం వైద్య సహాయం వంటి వాటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీరిలో కొందరు అంధులు, కొందరు పక్షవాతంతో బాధపడుతున్నవారు, కొందరు మానసిక వికలాంగులు, కొందరు చెవిటి మరియు మూగవారు ఉన్నారని,యుద్ధం మొదలైనప్పటి నుండి గ్యాస్ కొరత తీవ్రంగా ఉండటంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు.చాలా దయనీయమైన పరిస్థితుల్లో జీవిస్తున్న వారికి నిధులు, సిబ్బంది, వాలంటీర్ల రూపంలో తక్షణ సహాయం అవసరమని తెలిపారు.భారతదేశం, యూకే, యూఏఈ తదితర దేశాలలో ఉన్న దాతలు , సీఎస్ఆర్ బృందాలు వారికి మద్దతు ఇవ్వడానికి ముందుకు రావాలని ఆమె అభ్యర్థించారు.. తమ కుమార్తె అనైరా పుట్టినరోజును అనవసర వృధా ఖర్చులతో, ఆర్భాటాలతో కాకుండా, అసహాయుల సేవకు వినియోగించిన సందర్భంగా విద్యా, సుస్విత్ దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు.అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, ప్రత్యేక పాఠశాలలలో ఎవరైనా పుట్టినరోజులు,ప్రత్యేక సందర్భాలను జరుపుకోవాలనుకుంటే భారత్ లో 00919133304555,విదేశాల్లో 00447919365222 ఫోన్ నంబర్లలో తమను సంప్రదించవచ్చని త్రికళ తెలియజేశారు. ఆర్థిక స్తోమత ఉన్న వారు మానవత్వంతో స్పందించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## అమరావతిలో రైతులకు గుడ్ న్యూస్

## -మే 1 నుంచి ఖాతాల్లో జమ

**అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి రాజధానిలో రైతులకు ఇవాళ మరో గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా రెండో విడతలో రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ముందుగా ఇచ్చిన హామీ మేరకు కౌలు మొత్తాలు పంపిణీ చేయాలని నిర్ణయించింది.**

**ఇందుకోసం మే1 ను ముహూర్తంగా నిర్ణయించింది. ఈ మేరకు వారి ఖాతాల్లో మే1న నగదు జమ చేయనున్నట్లు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.**

# కాంగ్రెస్ పార్టీ గొప్ప సైనికుడిని కోల్పోయింది

**- జావేద్ మరణం నన్ను తీవ్రంగా కలచివేసింది**

ఖమ్మం, నేటి శుభోదయ ::: దివంగత కాంగ్రెస్ నాయకుడు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ మృతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు విక్రమార్క పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జావేద్ చిత్రపటానికి మొదటగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు నున్నా నాగేశ్వరరావు ఇతర సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహమ్మద్ జావేద్ మరణం కాంగ్రెస్ పార్టీకి, ఖమ్మం జిల్లాకు తీరని లోటు అన్నారు. జావేద్ మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. భవిష్యత్తులో సమాజానికి ఎంతో సేవ చేయగలిగే వ్యక్తిని మనం కోల్పోయామని బాధాతప్త హృదయంతో పేర్కొన్నారు. నేను ఎప్పుడు ఖమ్మం పర్యటనకు వచ్చినా, పర్యటన ముగిసే వరకు జావేద్ తనతోనే ఉండేవారని అన్నారు. కానీ దురదృష్టవశాత్తు ఆరోజు సత్తుపల్లి, అశ్వరావుపేట పర్యటనలో ఆయన లేరని ఆవేదనతో చెప్పారు. విద్యార్థి నాయకుడిగా (ఎన్ ఎస్ యుఐ), యువజన కాంగ్రెస్ నాయకుడిగా పార్టీ సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్న వ్యక్తి మహమ్మద్ జావేద్ అని డిప్యూటీ సీఎం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ విలువలను, సిద్ధాంతాలను స్పష్టంగా వివరించే గొప్ప వక్తగా జావేద్‌ను భట్టి విక్రమార్క అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక వంటి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా జావేద్‌ను నియమించేటప్పుడు ఆయన సామర్థ్యంపై తనకు పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. ఆ బాధ్యతను ఆయన సమర్థవంతంగా నిర్వహించారన్నారు. ఏఐసీసీ ప్లీనరీ సమావేశాల్లో సేవాదళ్ యూనిఫాంలో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, జాతీయ స్థాయి నాయకుల దృష్టిని కూడా మహమ్మద్ జావేద్ ఆకర్షించారని గుర్తు చేశారు. జావేద్ మరణం పార్టీకి ఒక గొప్ప సైనికుడిని కోల్పోవడమేనని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా నివాళులర్పించారు.జావేద్ కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, పార్టీ నిర్వహించే మేధోమథన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారన్నారు. అక్కడ నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ప్రయత్నించేవారని తెలిపారు. రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్, సేవాగ్రామ్ వంటి శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొని, ఒక క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా పార్టీ కోసం పనిచేశారని కొనియాడారు.రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, పెద్ద పదవుల్లో ఉన్నవారే పార్టీని వీడి వెళ్తున్న సమయంలో జావేద్ నిబద్ధతతో పార్టీలోనే కొనసాగారని గుర్తుచేశారు. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించి, అందరినీ ఒప్పించి మరీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా జావేద్‌కు బాధ్యతలు అప్పగించామని చెప్పారు.గత పదేళ్లుగా జిల్లాలో పార్టీకి ఎమ్మెల్యేలు లేకపోయినా, ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా అధైర్యపడకుండా పోరాటాలు చేశారని భట్టి విక్రమార్క తెలిపారు. కార్యకర్తలను అరెస్ట్ చేసినా, పోలీసులు లాఠీచార్జ్ చేసినా వెరవకుండా, ఎవరికీ తలవంచకుండా పార్టీ సిద్ధాంతాల కోసం జావేద్ పనిచేశారని కొనియాడారు.ఖమ్మం నగరంలోని ప్రతి డివిజన్‌లో కమిటీలను వేసి, అధ్యక్షులను నియమించి, వారికి ఫోటోలతో కూడిన ఐడి కార్డులు ఇచ్చి పార్టీని వ్యవస్థీకృతం చేశారని ప్రశంసించారు. జావేద్ ఖమ్మంలో రూపొందించిన ఈ ఆర్గనైజేషన్ మోడల్‌ను చూసి, అప్పటి రాష్ట్ర పార్టీ ఇన్-ఛార్జ్ మాణిక్యం ఠాగూర్, ఇతర జిల్లా అధ్యక్షులు కూడా ఆశ్చర్యపోయారని అన్నారు. ?జావేద్ కుటుంబాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఆ కుటుంబాన్ని ఏనాడూ ఒంటరి చేయబోమని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. జావేద్ ఇద్దరు పిల్లల బాధ్యతను పార్టీ తీసుకుంటుందని చెప్పారు.



## ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-గుడివాడలో హోమియోపతి వెల్నెస్ కిట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము**

**-దేశవ్యాప్తంగా ఆయుష్ వైద్య విధానాలకు ప్రోత్సాహం.**



గుడివాడ, ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఈ దిశగా ఏపీతోపాటుగా దేశవ్యాప్తంగా ఆయుష్ వైద్య విధానాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ కింద హోమియోపతి వెల్నెస్ కిట్ల పంపిణీ కార్యక్రమం గుడివాడ 15వ వార్డు గుడ్‌మెన్ పేటలో జరిగింది. ఈ సందర్భంగా హోమియో వైద్యులతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము 100మందికి వెల్నెస్ కిట్లు పంపిణీ చేశారు. ముందుగా ఎమ్మెల్యే రాము వెల్నెస్ కిట్లను పరిశీలించారు. అనంతరం కిట్లలో ఉన్న హోమియోపతి మందుల వినియోగం, వాటి పనితీరుపై కిట్లు తీసుకున్న ప్రతి ఒక్కరికి వైద్యులు ప్రత్యేక అవగాహన కల్పించారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ షెడ్యూల్డ్ క్యాస్ట్ ప్రాంతాల్లో ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం వృద్ధుల కోసం ప్రవేశపెట్టిన ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మన గుడివాడ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే నా లక్ష్యమని, ఈ మేరకు కృషి చేస్తున్నామన్నారు. తొలివిడతగా నేడు గుడ్ మెన్ పేటలో పంపిణీ జరిగిందని త్వరలో ఇతర ప్రాంతాల్లో కూడా, పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వెల్నెస్ కిట్లలో ప్రజల ఆరోగ్యానికి అవసరమయ్యే ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని రక్తహీనత, కీళ్ల నొప్పులు, అజీర్తితో



పాటుగా సాధారణ జబ్బులకు సంబంధించిన హోమియో మందులు, హోమియో ఉత్పత్తి చేసిన నొప్పులకు సంబంధించిన ఆయిల్ ప్యాకెట్లు, జుట్టు సంరక్షణ షాంపు ప్యాకెట్లు ఈ కిట్లలో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, హోమియో రీసెర్చ్ సెంటర్ వైద్యులు రవికుమార్, శివప్రసాద్, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, వేసపోగు ఇమ్మానుయేలు, వార్డు నాయకులు, హోమియో జూనియర్ వైద్యులు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జనసేన నేతలు




గుడ్లవల్లేరు, ఏప్రిల్ 26 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మండల పరిధిలోని వడ్లమన్నాడు గ్రామంలో స్థానిక జనసేన నాయకులు. అడపా రామ్మోహన్ రావు, కటకం నాగకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జనసేన నాయకులు బండి రామకృష్ణ, సందు పవన్, పంచకర్ల అమర్, పేర్ని జగన్ అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిత మజ్జిగ పంపిణీ చేసి పాదచర్లకు, వాహనదారులకు, జనసేన నాయకులు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వడ్రమన్నాడు లో అడపా రామ్మోహన్ రావు, కటకం నాగకృష్ణ , ఆధ్వర్యంలో 8 సంవత్సరాలుగా నిరంతరాయంగా చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేస్తున్నారని. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పార్టీ ఆవిర్భావం రోజు నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని వారు ఇరువురికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. జనసేన నాయకులు. గరికపాటి బాలాజీ, సీతాల సుభాషిణి, మంగళగిరి దుర్గరాజు,పెన్నేరు శేఖర్, గరికిపాటి శుభ్రమణ్యం, మండా సుబ్బారావు, పుల్లేటి నగేష్,మాదాసు నరేష్,మాదాసు కొండ,పురమా మహేష్,అడపా అనిల్,రేపల్లి కాకాణి,లేళ్లగరువు గ్రామ జనసేన పార్టీ అద్యక్షులు నాగా ,తోట తేజ,మద్రివాడ



శాంతి,పురమా వీరాస్వామి,పురమా ప్రసాద్ ,మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పెన్నేరు రమేష్ బాబు, గరికిపాటి రాంబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రదాన కార్యదర్శి తోట రమేష్,పామర్తి అనిల్, గరికిపాటి నాగేశ్వరరావు, పుల్లేటి రాజాప్రసాద్,కొణతం చింతయ్య , జన సైనికులు , తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ కష్టాలు.. బంకుల దగ్గర వాహనాల బారులు!



విజయవాడ, ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్రోల్, డీజల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి కృష్ణాజిల్లా, విజయవాడలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. పెట్రోల్ బంక్‌ల వద్ద కిలోమీటర్ల పొడవునా వాహనాల క్యూలు కనిపిస్తున్నాయి.ఇంధనం కోసం గంటల తరబడి ఎదురుచూస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు పెట్రోల్ బంక్‌ల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. కొన్ని చోట్ల మాత్రం పరిమితంగా ఇంధనం అందిస్తున్నారు. విజయవాడ, కృష్ణాజిల్లాలోని అనేక బంక్‌లలో మోటార్ సైకిళ్లకు రూ.300 వరకు మాత్రమే, ఫోర్ వీలర్లకు రూ.1500 వరకు మాత్రమే పెట్రోల్, డీజల్ పోస్తున్నట్లు సమాచారం. దీంతో వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో బ్లాక్ మార్కెట్ విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేతి వాటం చూపించి అధిక ధరలకు ఇంధనం అమ్ముతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం స్పందన కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది.విజయవాడలోని పెట్రోల్ బంక్‌ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు రంగంలోకి దిగారు. భారీ క్యూల వల్ల రోడ్లపై రద్దీ పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. పెట్రోల్ బంక్ యాజమాన్యాలు తెలిపిన ప్రకారం ప్రస్తుతం ఉన్న ఇంధన నిల్వలు మరో మూడు నుంచి నాలుగు గంటలకే సరిపోతాయని చెబుతున్నారు. దీంతో వినియోగదారుల్లో మరింత ఆందోళన నెలకొంది. ఈ పరిస్థితి ఎంతకాలం కొనసాగుతుందో అన్న సందేహం ప్రజలను కలవరపెడుతోంది. మొత్తంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన కొరత సమస్య త్వరగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. లేదంటే ప్రజలకు మరింత ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి బంగారు హారం కానుక



విజయవాడ, ఏప్రిల్ 26 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి హైదరాబాద్‌కు చెందిన వేమూరి శివ రామ ప్రసాద్ అమ్మవారికి బంగారు హారం మొక్కుబడిగా చెల్లించుకున్నారు. ఇరవై మూడు గ్రాములు బరువున్న బంగారు హారం మార్కెట్ ధరల ప్రకారం సుమారు మూడు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల తొంభై రెండు రూపాయలు ఉంటుందని అంచనా. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## ఏలూరు జిల్లాలో డీజిల్ కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**- డీజిల్ కొరత ఉందన్న అవాస్తవాలు వ్యాప్తితో ప్రజలు భయాందోళనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి- ధాన్యం సేకరణ లారీలకు, ఆక్వా చెరువులకు అవసరాలకు సరిపడా డీజిల్ అందించాలి**

ఏలూరు, నేటి శుభోదయ ::: ఏలూరు జిల్లాలో డీజిల్ కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లాలో డీజిల్ కొరత అంశంపై జిల్లా కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి శనివారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జిల్లాలో డీజిల్ కొరత ఉందని మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం కావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని, ప్రజల అవసరాలకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ప్రజలకు అందుబాటులో ఉంచి ఎటువంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బంకులలో సరిపడా డీజిల్ నిల్వలు ఉన్నాయని ప్రజలకు తెలియజేసి, ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా





చూడాలన్నారు. ప్రస్తుత రబీలో ధాన్యం రవాణాకు వినియోగించే వాహనాలకు ఎటువంటి డీజిల్ కొరత లేకుండా చూడాలని, అదేవిధంగా ఆక్వా రైతులకు అవసరాలకు సరిపడా డీజిల్ సరఫరా కు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులతో సమన్వయము చేసుకుని జిల్లాలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ఏ బంక్ లోనూ పూర్తి నిల్వలు అయిపోకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు ఆయిల్ కంపెనీలలో మాట్లాడి, జిల్లా అవసరాల మేరకు ఆయిల్ సరఫరాలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి నుండి కూడా ఆయిల్ నిల్వలు పక్కదారి పట్టకుండా నిఘా పెట్టాలన్నారు. డీజిల్ కొరత ఏర్పాటుడుతుందనే ప్రజలు పెద్దమొత్తంలో డీజిల్ కొనుగోలు చేయకుండా వారికి అవగాహన కలిగించాలన్నారు. పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వార్తలను ఖండిస్తూ ప్రకటనలు జారీ చేయాలనీ, . అవసరానికి తగిన విధంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇదే సమయంలో, డిమాండ్‌కు అనుగుణంగా నిరంతర సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పార్థసారధి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అవసరాల మేరకు డీజిల్ ను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో డీజిల్ కు ఎటువంటి కొరతా లేదన్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో డీజిల్ కొరతపై వస్తున్న ప్రచారం నేపథ్యంలో ప్రజలు భయాందోళనలకు లోనవుతూ పెట్రోల్ బంకుల వద్ద అధిక సంఖ్యలో చేరుతున్నారని పేర్కొన్నారు. అవసరం లేకపోయినా డీజిల్‌ను నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించడం వల్ల అనవసర రద్దీ ఏర్పడుతోందని చెప్పారు. అయినప్పటికీ డిమాండ్ మేర సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో సగటున రోజుకు 365 కిలో లీటర్ల డీజిల్ వినియోగం జరుగుతున్నదని, డీజిల్ కొరత వస్తుందన్న వదంతులతో గత వారం రోజులుగా 10 నుండి 20 శాతం అధికంగా కొనుగోళ్లు పెరిగాయని, అందుకు అనుగుణంగా సరఫరా ను కూడా పెంచామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు జిల్లాలో ఎటువంటి కొరత లేదని మంత్రికి స్పష్టం చేశారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి ), చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ లు మాట్లాడుతూ డీజిల్ నిల్వలు ఐపోతున్న బంకులు వివరాలు ముందుగానే తెలుసుకుని వాటికి డీజిల్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ లు మాట్లాడుతూ తమ ప్రాంతంలో ప్రస్తుత రబీలో ధాన్యం రవాణాకు వినియోగించే వాహనాలకు ఎటువంటి డీజిల్ కొరత లేకుండా చూడాలని, అదేవిధంగా ఆక్వా రైతులకు అవసరాలకు సరిపడా డీజిల్ సరఫరా కు చర్యలు తీసుకోవాలన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధి జగదీష్ , హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధి మహేష్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధి సూర్య లు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో గత వారంరోజులుగా సాధారణం కన్నా 10 నుండి 20 శాతం మేర అధికంగా డీజిల్ సరఫరాను చేస్తున్నామన్నారు. డిమాండ్ ను అనుసరించి పెట్రోల్, డీజిల్ సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు.

## జగన్ పాలనలో గీత కులాలపై జరిగిన దారుణాలపై వైసీపీ గీత కులాల నాయకులు ఎందుకు నోరు మూసుకున్నారు

**-శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సూటి ప్రశ్న.**

**-దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించడం పై సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు**

**-యువగళం హామీలు నెరవేర్చిన నారా లోకేష్ పై మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసలు**

**-తెలుగుదేశం పార్టీ కాలంలోనే శెట్టిబలిజలకు గుర్తింపు దక్కిందన్న రెడ్డి సుబ్రమణ్యం**





విజయవాడ, ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) శెట్టిబలిజ జాతికి నామకరణం చేసిన కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి పేరును కూడా వైసిపి శెట్టిబలిజ నాయకులు స్మరించలేదని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకులు, సేవామూర్తి కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి గారి జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించేందుకు జీవో 629 జారీ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, విజయవాడలోని బెంజ్ సర్కిల్ సమీపంలోని జ్యోతి కన్వెన్షన్ హాల్‌లో శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అధ్యక్షత వహించగా, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం , టిడిపి కృష్ణా జిల్లా అధ్యక్షులు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు శెట్టిబలిజ జాతి తరపున పాలాభిషేకం నిర్వహించి, జీవో ద్వారా జాతి ఆత్మగౌరవాన్ని గుర్తించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో శెట్టిబలిజల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా జాతి మనోభావాలను గుర్తించి మాట ఇవ్వడమే కాకుండా, అధికారంలోకి రాగానే నిలబెట్టుకున్న విద్య మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శెట్టిబలిజ జాతి యావత్తు గర్వించదగ్గ సేవలందించిన కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి వల్లే ఈనాడు సంఘంలో శెట్టిబలిజలు గుర్తింపు పొందారన్నారు. విజయవాడ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభకు తెలంగాణ రాష్ట్రంనుండి గొప్ప మనసుతో సంఘీభావం తెలియ చేసేందుకు విచ్చేసిన హైదరాబాద్ శెట్టిబలిజ సంఘం వారిని అభినందించారు. ఆది నుండి తెలుగుదేశం పార్టీ శెట్టిబలిజ సంక్షేమం కొరకు పాటుపడిందన్నారు. కుడిపూడి సత్తిబాబు మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడానికి జీవో విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరు శెట్టిబలిజ జాతి ఉన్నంతకాలం సువర్ణ అక్షరాలతో లెక్కించబడుతుందన్నారు. జగన్ పాలనలో బీసీలను మరి ముఖ్యంగా గీత కులాలను ఓటు బ్యాంకుగా చూసి వాడుకున్నారని ధ్వజమెత్తారు. గీత కుటుంబానికి చెందిన 16 ఏళ్ల యువకుడు తన సోదరిని ఏడిపించిన అల్లరి మూకలను ప్రశ్నించినందుకు సజీవ దహనం చేస్తే వైసీపీ నాయకులు జగన్ భజనలో నిమగ్నమయ్యారే గాని బాధిత కుటుంబానికి న్యాయం చేయలేదని దుయ్యబట్టారు. స్వతంత్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న గారి విగ్రహాన్ని కూల్చి అవమానించిన నీచమైన చరిత్రకు వైసిపి నాయకుల కేరాఫ్ అడ్రస్ అన్నారు. మితిమీరిన పదజాలంతో మహిళలను సోషల్ మీడియా వేదికలపై తూలనాడిన విష సంస్కృతికి వైయస్ జగన్ ఆద్యం పోసారన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శెట్టిబలిజలకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించి, 50% ఫీజు రాయితీ ఇచ్చారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పాలనలోనే గీత కులాలు రాజకీయంగాను ఆర్థికంగాను బలపడ్డాయన్నారు. రాజధాని ప్రాంతంలో శెట్టిబలిజ సంఘం కార్యాలయం కోసం బీసీ సంఘం నాయకులు కుడిపూడి సత్తిబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల శెట్టిబలిజ సంఘ నాయకులు పాల్గొన్నారు .



## శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ నూతన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ కుటుంబం



విజయవాడ, ఏప్రిల్ 26 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న సి.జె కుటుంబానికి దుర్గగుడి పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఆలయ కార్యనిర్వహణాధికారి (జు.వా) స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ కలెక్టర్ వి.కె. శీనానాయక్ ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారి హారతి దర్శనంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్, అర్చక బృందం వేదమంత్రోచ్ఛారణల మధ్య సి.జె కుటుంబానికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు. వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు.

## శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్న విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు దంపతులు



విజయవాడ, ఏప్రిల్ 26 (నేటి శుభోదయ):- విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు పుట్టినరోజు సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ వారిని ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ దంపతులకు ఆలయ ఈవో శీనానాయక్ వేద పండితులతో వేద ఆశీర్వచనం చేయించి అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు

## 'లీజ్ దారులు నిబంధనలు పాటించకపోతే లైసెన్స్ రద్దు'



విజయవాడ, ఏప్రిల్ 26 (నేటి శుభోదయ):- శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయ ప్రాంగణంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న లీజుదారులందరితో ఆదివారం మధ్యాహ్నం ఈ.ఓ వికె శీనా నాయక్ అత్యవసర సమావేశం నిర్వహించారు.సంబంధిత విభాగం అధికారులైన ఎన్. రమేష్ బాబు, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రంగారావు తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం లో ఉన్న షాప్ యజమానులు, లైసెన్స్ దారులు యీ సమావేశంలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు నిర్ణయించిన ప్రారంభ, ముగింపు సమయాలను ఖచ్చితంగా లీజ్ దారులు పాటించాలని, ప్రతి దుకాణం తమ వద్ద ఉన్న వస్తువుల ధరల పట్టికను అందరికీ కనిపించేలా ప్రదర్శించాలి. అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదు.భక్తులు నుండి పిర్యాదు అందితే లైసెన్స్ రద్దు చేయడానికి సిద్ధం అని,మహా మండపం, పార్కింగ్, శారీస్ కలెక్షన్, మొబైల్ డిపాజిట్, స్పాట్ ఫోటో, శారీస్ దుకాణంలో పనిచేసే సిబ్బంది (స్త్రీ/పురుషులు) అందరి ఆధార్ వివరాలు, ఫోటో కాపీలు, వారి పూర్వ చరిత్ర, లీజ్ దారులు దేవస్థానం కార్యాలయంలో అందజేయాలని,వారి సిబ్బంది అందరికీ సరైన ఐడెంటిటీ కార్డులు జారీ చేయాలని, విధుల్లో ఉన్నప్పుడు వారు తప్పనిసరిగా వాటిని ధరించాలని,దుకాణదారుల మధ్య ఎటువంటి వివాదాలు, గొడవలు లేదా పోలీస్ ఫిర్యాదులు తలెత్తినా వాటిని తీవ్రంగా పరిగణించడం జరుగుతుంది.అటువంటి సందర్భాల్లో, ఎటువంటి మినహాయింపు లేకుండా సంబంధిత రెండు దుకాణాల లీజులను రద్దు చేసి, సీల్ వేయడం జరుగుతుంది.లీజుదారులు అందరూ తమ లీజు/టెండర్ ఒప్పంద పత్రాల్లో పేర్కొన్న నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి.అద్దె బకాయిలు ఉన్న లీజ్ దారులు వెంటనే బకాయి చెల్లించాలని,భక్తులతో దురుసు ప్రవర్తన చేసిన వారి లీజ్ రద్దు చేయబడుతుంది.షాప్ లకు కేటాయించిన ప్రదేశం దాటి ఏమాత్రం ముందుకు వచ్చినా చర్యలు తీసుకొని, లైసెన్స్ రద్దు కు సిద్ధం అని,క్లోక్ రూమ్, చెప్పులు స్థాండ్ వద్ద నిర్ణయించిన కంటే ఎక్కువ రుసుము వసూల్,కొబ్బరికాయ కొట్టె చోట భక్తులు నుండి రుసుము డిమాండ్ పిర్యాదులు భక్తుల నుండి వస్తున్నందున తగు చర్యలకు ఆదేశం. దేవస్థానం లో ఉన్న లీజుదారులందరూ ఈ నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా దిగువ స్థాయి అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



విజయవాడ, ఏప్రిల్ 26 (నేటి శుభోదయ):- ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు..

## ఘనంగా జగద్గురు శ్రీ విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 333వ ఆరాధన మహోత్సవ కార్యక్రమం



విజయవాడ, ఏప్రిల్ 26 (నేటి శుభోదయ):- సెంట్రల్ లోని 62వ డివిజన్ పాయకాపురం పెట్రోల్ బంక్ పక్కన శ్రీ గాయత్రి విశ్వబ్రాహ్మణ సేవా సంఘం వారు నిర్వహించిన జగద్గురు శ్రీ విరాట్ పోతులూరు వీరబ్రహేంద్ర స్వాములవారి 333వ ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందుతూ, కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ, జగద్గురు శ్రీ విరాట్ పోతులూరు వీరబ్రహేంద్ర స్వాములవారి బోధనలు మనకు ధార్మికత, నైతిక విలువలు, సేవాభావం వంటి గొప్ప సందేశాలను అందిస్తాయని తెలిపారు. సమాజంలో శాంతి, ఐక్యత, సోదరభావం నెలకొల్పడంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యువత స్వామివారి ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సన్మార్గంలో నడవాలని, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భక్తులందరికీ స్వామివారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కమిటీ అధ్యక్షులు గుత్తి శ్రీనివాస చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి ఖ వెంకటేశ్వరరావు, వనపర్తి సుబ్రహ్మణ్యం,కొరపాక బాలు, కూర్మా చార్యులు, వాసు, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు, పట్టువస్త్రాలను అమ్మవారికి సమర్పించిన ఎమ్మెల్యే బొండా ఉమా, ఎంపి కేశినేని చిన్ని



విజయవాడ, ఏప్రిల్ 26 (నేటి శుభోదయ):- సెంట్రల్ లోని 33వ డివిజన్ సత్యనారాయణపురం, +ూ రాజు రోడ్డులోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయం, కళ్యాణ మండప అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి మహోత్సవాలలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమమహేశ్వర రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికి ఘనంగా ఆహ్వానించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించగా, అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగుతూ భక్తులతో నిండిపోయింది. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ వాసవి మాత జయంతి పర్వదినం ఆర్యవైశ్య సమాజానికి మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి వర్గానికీ ధర్మం, న్యాయం, త్యాగం వంటి విలువలను గుర్తు చేసే పవిత్రమైన సందర్భంగా నిలుస్తుందని పేర్కొన్నారు. వాసవి మాత ఆత్మబలిదానం సమాజానికి శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహించడం ద్వారా సాంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉందని, ఆంధ్రప్రదేశ్‌లోని పెనుగొండ వాసవి మాత ఆలయం దేశవ్యాప్తంగా భక్తుల విశ్వాసానికి కేంద్రబిందువుగా నిలిచిందని, ఆర్యవైశ్య పెద్దల అభ్యర్థన మేరకు ఆ ఆలయానికి మరింత ప్రాధాన్యత కల్పించబడినట్లు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని, సంక్షేమం-అభివృద్ధి సమతుల్యతతో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, అమ్మవారి ఆశీస్సులతో రైతులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగులు సహా ప్రతి వర్గం ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, రాష్ట్రం ఆర్థికంగా మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదానం కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించాయని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, వృద్ధులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని ఉమా హామీ ఇచ్చారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, శాశ్వత వసతులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో:- ఆలయ కమిటీ అధ్యక్షులు తుమ్మలపెంట శ్రీనివాస్, పెనుగొండ సుబ్బరాయుడు, దేవకి సురేంద్రబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, వ్యాపార వర్గ ప్రతినిధులు, మహిళా సంఘాలు, యువకులు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు పాల్గొన్న మాజీ మంత్రి వెల్లంపల్లి



విజయవాడ, ఏప్రిల్ 26 (నేటి శుభోదయ):- 44వ డివిజన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం, అర్బన్ జిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి అమ్మవారి జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకుని చెరువు సెంటర్ (చిట్టినగర్) ప్రాంతంలో నిర్వహించిన శోభాయాత్రలో, స్థానిక శేషయ్య వీధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వారు నిర్వహించిన శోభాయాత్రలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. వెల్లంపల్లి శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కల్యాణం కోసం, ధర్మ రక్షణ కోసం అవతరించిన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆయన ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో వెల్లంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. భక్తుల కోలాహలం, మంగళవాయిద్యాల నడుమ సాగిన ఈ శోభాయాత్రలో ఆయన స్థానిక ప్రజలతో ముచ్చటిస్తూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని వెల్లంపల్లి తెలియజేశారు.

## వినియోగదారులు డీజిల్, పెట్రోల్ కొరత ఉందనే వదంతులు ఎవ్వరు కూడా నమ్మవద్దు

**- అన్ని పెట్రోల్ బంకులలో డీజిల్ మరియు పెట్రోల్ నిల్వలు ఉన్నాయి, ఎక్కడ కూడా కొరతలేదు- వినియోగదారు లెవ్వరూ అవసరానికి మించి పెట్రోల్ డీజిల్ కొనుగోళ్లు చేయరాదు - కృత్రిమ కొరత సృష్టించకూడదు**



అనంతపురం, నేటి శుభోదయ ::: జిల్లాలో అందరు వినియోగదారులు డీజిల్ మరియు పెట్రోల్ కొరత ఉందనే వదంతులు ఎవ్వరు కూడా నమ్మవద్దని, అన్ని పెట్రోల్ బంకులలో డీజిల్ మరియు పెట్రోల్ నిల్వలు ఉన్నాయని, ఎక్కడ కూడా కొరతలేదని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. డీజిల్ మరియు పెట్రోల్ కొరత ఏర్పడుతుందనే ఆందోళనలో వినియోగదారుల కొనుగోళ్లు భారీగా పెరిగినందువలన అనేక పెట్రోల్ బంకుల వద్ద రద్దీ కనిపిస్తోందన్నారు. జిల్లాలో రోజువారీ అమ్మకాలు పెట్రోల్ 2,57,000 లీటర్లు, డీజిల్ 3,83,000 లీటర్లు కాగా, తేదీ 25.04.2026 న ఒక్కరోజే పెట్రోలు 4,66,000 లీటర్లు డీజిల్ 6,11,000 లీటర్లు వినియోగదారులకు అమ్మకం చేయడం జరిగిందన్నారు. వినియోగదారులు డీజిల్ కొరత ఏర్పడుతుందనే ఉద్దేశంతో ప్యానిక్ కొనుగోళ్లు చేయడం జరుగుతున్నదన్నారు. జిల్లాలో 211 పెట్రోల్ బంకులలో ప్రస్తుతం 14,45,000 లీటర్లు పెట్రోల్ మరియు 13,34,000 లీటర్ల డీజిల్ నిల్వలు ఉన్నాయని డీజిల్ కొరత ఏర్పడుతుందని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులకు వారి అమ్మకాలకు సరిపడా డీజిల్ మరియు పెట్రోల్ సరఫరా చేయవలయునని సంబంధిత ఆయిల్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లకు ఆదేశములు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలోని అందరు పెట్రోల్ బంకుల యజమానులు వారి అవసరానికి సరిపడా డీజిల్ మరియు పెట్రోల్ సంబంధిత ఆయిల్ కంపెనీల నుండి సరఫరా చేయించుకుని ఎటువంటి కొరత లేకుండా వినియోగదారులకు సరఫరా చేయాలని కోరడమైనదన్నారు. వినియోగదారు లెవ్వరూ అవసరానికి మించి పెట్రోల్ మరియు డీజిల్ కొనుగోళ్లు చేయరాదని, కృత్రిమ కొరత సృష్టించకూడదన్నారు. పెట్రోల్ బంకుల యజమానులు వినియోగదారులకు ప్లాస్టిక్ క్యాన్లు యందుగాని, బాటిళ్ళ యందుగాని, ఏ ఇతరమైన డ్రమ్ముల యందుగాని డీజిల్ మరియు పెట్రోల్ నింపి అమ్మకము చేయరాదన్నారు. కేవలము వినియోగదారుల వాహనముల యందు మాత్రమే పెట్రోల్ మరియు డీజిల్ నింపి అమ్మకములు జరపవలెనన్నారు. జిల్లా నందు ఎవరైనా పెట్రోల్ బంకుల యజమానులు స్టాక్ నిల్వచేసినా, బ్లాక్ మార్కెట్ చేసినా కృత్రిమ కొరత సృష్టించినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలతో పాటుగా వారి లైసెన్సును రద్దు చేయడం జరుగుతుందని తెలియజేయడమైనన్నారు. పెట్రోల్ బంకులను పర్యవేక్షించుటకు రెవెన్యూ, పోలీసు, పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్లు మరియు లీగల్ మెట్రోలజీ అధికారులు టీములుగా ఏర్పడి ఎప్పటికప్పుడు పెట్రోలు బంకుల యందు పెట్రోల్ మరియు డీజిల్ కొరత లేకుండా ఎటువంటి రద్దీ లేకుండా పర్యవేక్షించవలయునన్నారు. జిల్లా నందుగల అందరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు మరియు పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్లు వారి పరిధిలో గల అన్ని పెట్రోల్ బంకులను తనిఖీ చేయుచూ పెట్రోల్ మరియు డీజిల్ కొరత రానివ్వకుండా పర్యవేక్షించాలన్నారు.

## రాజానగరంలో నియోజకవర్గ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూతన భవన పున నిర్మాణానికి ఘనంగా శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే బలరామకృష్ణ



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.)-తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం రాజానగరం గ్రామంలో నియోజకవర్గ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూతన భవన పునః నిర్మాణానికి



ఆదివారం స్థానిక శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ లాంఛనంగా శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి తనకాల వెంకట రమణమ్మ నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా నియోజకవర్గానికి చెందిన ఎన్డీయే కూటమి ముఖ్య నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వీరితో పాటుగా ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు మరియు జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## "కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంలో వైసీపీ ఇన్చార్జి వడ్డీ రఘురాం నాయుడు"



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 26 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంలో భాగంగా 20వ వార్డు ఇంచార్జి రాజా త్రినాధ్ ఇంటి వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడేపల్లిగూడెం వైసీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కార్యకర్త యుద్ధంలో సైనికులలో పనిచేయాలని మనందరం కలిసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసిన రోజే మనకు మంచి జరుగుతుందని కార్యకర్తలకు ఉద్బోధించారు.

కార్యకర్తలకు అండగా ఉంటానని మీకు ఏ అవసరం వచ్చిన నా దగ్గరకు రావచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి టౌన్ అధ్యక్షులు గొర్రెల శ్రీనివాసరావు, కలిసేట్టి తాతారావు, గుండుబోగుల బలుసులు, మహిళా అధ్యక్షురాలు మండ పద్మావతి, బుడి ప్రసాద్, మానుకొండవెంకటేశ్వరావు,కాకర్ల శ్రీనివాస్, పాలూరి దొరబాబు, అశోక్ దొర, బండి నరసింహరావు, వట్టి బుజ్జి, ములపర్తి ఆఖిల్, సత్తిబాబు, కునుకు పుల్లయ్య, వింజమూరి శ్రీనివాస్,రెడ్డి శ్రీనివాస్, గోక వెంకటేశ్వరావు(ఫ్రీ) మరియు వైసిపి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పవిత్రత పరిమళించిన మారయ్య కావమ్మ తిరుణాలు





పులిచెర్ల, ఏప్రిల్ 26,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా, పులిచర్ల మండలం, గేటుకాడ బెస్తపల్లి లో ఆదివారం మారయ్య కావమ్మ తిరుణాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులిచర్ల మండలం ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుణాలు సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పులిచర్ల మండల వైయస్సార్సీపీ కన్వీనర్ నాదముని రెడ్డి, గోవింద్ రెడ్డి, జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## మీ ఆయన పోలీసైతే బస్సు డ్రైవర్ను చెప్పుతో కొడతావా, ఇదేం ఘోరం



హైదరాబాద్, నేటి శుభోదయ ::: మీ ఆయన పోలీసైతే మాత్రం బస్ డ్రైవర్ను చెప్పుతో కొడతావా తల్లీ! ఇదేం ఘోరం" అంటూ సామాన్య జనం ఇప్పుడు ముక్కున వేలేసుకుంటున్నారు. అసలేం జరిగింది అవనిగడ్డ డిపో మేనేజర్ హనుమంతరావు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం కృష్ణా జిల్లా మోపిదేవిలోని పులిగడ్డ నాలుగు రోడ్ల సెంటర్లో విజయవాడ కరకట్ట బస్సు కోసం ప్రయాణికులు వేచి ఉన్నారు. అయితే ఆ స్టాప్లో బస్సు ఆగకపోవడంతో ఒక మహిళ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. వెంటనే తెలిసిన వ్యక్తిని పిలిపించి ఆయన మోటారు సైకిల్ పై ఎక్కి బస్సును వెంబడించారు. మోపిదేవి టోల్ ప్లాజా సమీపంలో బస్సును ఆపాలని మళ్ళీ చేయి ఎత్తారు. అక్కడ కూడా డ్రైవర్ బస్సు ఆపకపోవడంతో ఆమె కోపం నషాళానికి అంటింది. పట్టువదలని విక్రమార్కుడిలా అదే బైక్పై సుమారు 6 కిలోమీటర్లు ప్రయాణించి మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయం వద్ద బస్సును అడ్డుకున్నారు. బస్సు ఆగగానే డైవర్ దగ్గరకు వెళ్లిన సదరు ఆ మహిళ.. రెండు చోట్ల చేయి ఎత్తినా ఎందుకు ఆపలేదని నిలదీశారు. ఈ క్రమంలో డ్రైవర్ కూడా గట్టిగానే పరుష పదజాలంతో బదులివ్వడంతో ఆమె సహనం కోల్పోయింది. తన కాలి చెప్పు తీసి డ్రైవరు ఎడాపెడా కొట్టింది. అంతటితో ఆమె కోపం చల్లారలేదు. వెంటనే చల్లపల్లి బస్టాండ్ వద్దకు తన బంధువును ఫోన్ చేసి పిలిపించారు. బస్సు అక్కడికి చేరుకోగానే, ఆ బంధువు కూడా డ్రైవర్పై మరోసారి చెప్పుతో దాడి చేశారు.- పోలీస్ భార్య కావడంతో రాజీప్రజా రవాణా వ్యవస్థలో కీలకమైన డ్రైవర్పై ఇలా నడిరోడ్డుపై దాడి చేయడం చర్చనీయాంశంగా మారింది. దాడి చేసిన మహిళ ఒక పోలీస్ కానిస్టేబుల్ భార్య కావడంతో, ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లినా రాజీచేసి పంపించారు. దీంతో ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు కాలేదని తెలుస్తోంది. చట్టాన్ని రక్షించాల్సిన వారి కుటుంబ సభ్యులే ఇలా నిబంధనలు అతిక్రమించి దాడులకు దిగడంపై ఆర్టీసీ కార్మికులు, స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పట్టా ఎక్కడ

**- ప్రజా ప్రభుత్వంలో కూడా ప్రజల తలరాతలు మారలేదు**

**- ఖమ్మం 60 డివిజన్ లలో అర్హులైన పేదలకు ప్రభుత్వాలు మంజూరు చేసిన ఇళ్ల స్థలాల పట్టాలు ఒక డేటా రూపంలో తయారుచేసి దానిని యాప్ ద్వారా అందరికీ అందుబాటులో ఉంచాలి**



ఖమ్మం, నేటి శుభోదయ :::స్థానిక ఆర్ డి ఓ ఆఫీస్ సెంటర్లో సిపిఐ నాయకులతో కలిసి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొహమ్మద్ సలాం మాట్లాడారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధి 60 డివిజన్ లలో చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో వేల సంఖ్యలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంచి వాటికి ప్రభుత్వం ద్వారా పట్టాలు ఇవ్వడం జరిగింది. అనేక ప్రాంతాల్లో కొత్తగా కాలనీలు ఏర్పాటు అయినవి చాలా ఉన్నాయి దళార్లు ఇదే అదునుగా చూసి నగరంలో వీటన్నిటిలో కూడా దొంగ పట్టాలు తయారు చేసినందుకు 2000 నుండి 3000 రూపాయల వరకు డబ్బులు తీసుకొని డూప్లికేట్ పట్టాలని ఇస్తున్నారు. గతంలో అనేకసార్లు నకిలీ పట్టాలు వస్తున్నాయి, వాటిపై దృష్టి సారించాలని రెవిన్యూ డిపార్ట్మెంట్ వారి దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకునే నాధుడు లేని ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఇప్పుడున్న ప్రజాప్రతినిధులు కూడా నేనే రాజు నేనే మంత్రి అంటూ ప్రజాప్రతినిధులు ఇష్టం వచ్చినట్లు అధికారుల ద్వారా అర్హులైన పేదలకు పట్టాలు ఇచ్చామని చేతులు దులుపుకుంటున్నారు. ఎక్కడ కూడా రికార్డులు లేవు ఉదాహరణకు రమణ గుట్ట, బీసీ కాలనీ, చెరువు కట్ట ,జహీరాపూర్, పంపింగ్ వెల్ రోడ్, నిజాంపేట్, మాణిక్య నగర్ ,వైఎస్ఆర్ కాలనీ, దానవాయిగూడెం, రామన్నపేట, ధ్వంసలాపురం, త్రీ టౌన్ ఏరియా శ్రీనివాసా నగర్ చివరన అనేక ప్రాంతాల్లో కొన్ని సంవత్సరాల క్రిందట పట్టాలిచ్చారు, కానీ రికార్డులు లేవు. కరెంటు మీటరు కానీ, ఇంటి నెంబర్ గాని, ఏదైనా కనెక్షన్ ఇవ్వాలి అంటే ఇంటికి సంబంధించిన పట్టాలిస్తే ఇది ఒరిజినల్ పట్టా అయితే తాసిల్దారుల తో రాపించుకొని వస్తే వారికి కరెంటు డిపార్ట్మెంట్ వారు కనెక్షన్ ఇస్తామని ఇదే సమయంలో మున్సిపాలిటీ అధికారులు ఇంటి నెంబర్ ఇవ్వడానికి అనేక ఆంక్షలు విధిస్తూ వారు కూడా చేతులు దులుపుకుంటున్నారు. అక్కడికి వెళ్లి రికార్డులు పరిశీలిస్తే రికార్డులు లేవు ఎన్నో నెలలు తహశీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరిగి చివరికి దళారులను సంప్రదించగా మామూలు చేతులు తడపగా దానికి నకల్ దొరకటం లేదని రాసిస్తున్నారు. చిన్నపాటి గొడవకు పోలీస్ స్టేషన్లకు వెళ్తే తాసిల్దార్ కార్యాలయానికి రాస్తున్నారు. దళారులు రెండు వైపులా డబ్బులు తీసుకొని డేటా లేదంటున్నారు అందుకే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కచ్చితంగా ఇచ్చిన పట్టాలకు ఒక డేటా యాప్ ను ఏర్పాటు చేసి దాని ద్వారా ప్రజలకు వారికి హక్కు ఉందా లేదా అనే డేటాను పూర్తిగా ఒక యాప్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా రెవెన్యూ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వారిని ఉదేశించి ఈ సమస్య మీద అవసరమైతే కలెక్టరేట్ ఆఫీస్ ని ముట్టడిస్తాం అని సలాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, షేక్ చానా, కే సతీష్ రెడ్డి, డి శేఖర్ నాయక్,జహూర్, పిచ్చాయ్య తదితరులు పాల్గున్నారు.

## పెట్రోల్ కై బారులు తీరిన జనం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణంలో పెట్రోల్ కై పెట్రోల్ బంకుల వద్ద భారీగా తరలివస్తున్న జనం. టూ వీలర్స్ కార్లు ఇతరత్రా వాహనాలు వందల సంఖ్యలో క్యూలో నిలబడి గంటలకొద్దీ ఉంది పెట్రోల్ కొరకు క్యూలో నిలబడి నిరీక్షించాల్సి వస్తుంది. చాలా వరకు పెట్రోల్ బంకులు మూసివేసి స్టాక్ లేదని బోర్లు పెడుతున్నారు. అడపా దాటితో కొన్నిచోట్ల పెట్రోల్ బంకులు తెరుస్తున్నారు అక్కడ జన సందోహంతో కొట్టుమిట్టాడుతున్నాడు పెట్రోల్ కై. కొన్నిచోట్ల బార్లు తీరియున్న కొంతమందికే పెట్రోల్ పోసి స్టాక్ లేదని తిరిగి కొంతమందిని పంపించేస్తున్నారు. పెట్రోల్ బంక్ యూనియన్ సిండికేట్ ఐ పెట్రోల్ బంకులను మూసివేస్తున్నారని ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఆ గ్రహ వేషాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ఇతర ప్రాంతాలకు వెళ్లి వాహనదారులకు తీవ్ర సౌకర్యం ఏర్పడుతుంది.. ట్రావెల్స్ వారికి కొందరికి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి వారికి ఆదాయానికి గండి పడుతుంది. కృత్రిమ కొత్త సృష్టిస్తున్నారా లేదా పెట్రోలే స్టాక్ లేదా పెట్రోల్ సరఫరా చేసే దగ్గరే ఈ కొరత ఉందా తెలియటం లేదు. యుద్ధ సమయంలోనే పెట్రోల్కు కొరత ఏర్పడలేదని యుద్ధశీ చాలావరకు సమసిపోయిన పెట్రోల్ కొరత ఏర్పడటం ఏమిటని ప్రజలు ఆగ్రహ వేషాలకు గురవుతున్నారు. పెట్రోల్ ధరలు పెంచడం కోసమే పెట్రోల్ యాజమాన్యం సిండికేట్ అయి పెట్రోల్ లేదని కొత్త సృష్టిస్తున్నారని నిరసన వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న పెట్రోల్ కొరతను నివారించి అవినీతి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు వ్యవహరించాలని ప్రజలనుండి విజ్ఞాపనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ కొరతను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ప్రపంచ రికార్డుపై 'పంజా'బ్

## 265 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన పంజాబ్ కింగ్స్
## ఢిల్లీకి అనూహ్య పరాజయం
## శ్రేయస్, ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్ మెరుపులు
## కేఎల్ రాహుల్ సూపర్ సెంచరీ వృథా



ఆహా ఏమా మ్యాచ్... ఏమా కొట్టుడు! ఒకరిని మించి ఒకరు వంతులు వేసుకున్నట్లు... ప్రత్యర్థి బౌలర్లపై ఏదో పగ పట్టినట్లు... బంతిమీద ఆజన్మ శత్రుత్వం ఉన్నట్లు...

ఫోర్లు, సిక్స్‌లు ఒకటే మోత! మొదట కేఎల్ రాహుల్, నితీశ్ రాణా దంచి కొట్టడంతో ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ చరిత్రలో తమ అత్యధిక స్కోరు నమోదు చేసుకుంటే... పంజాబ్ కింగ్స్ మరో 7 బంతులు మిగిలుండగానే దాన్నిఊదేసింది. ఐపీఎల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన భారత ప్లేయర్‌గా కేఎల్ రాహుల్ రికార్డు సృష్టిస్తే... మేమేం తక్కువా అన్నట్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్, శ్రేయస్ అయ్యర్ విశ్వరూపం చూపారు. దీంతో ఐపీఎల్‌లో అత్యధిక పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన జట్టుగా పంజాబ్ తమ పేరిటే ఉన్న రికార్డును మరింత మెరుగు పరుచుకుంది. రెండు జట్లు కలిపి 49 ఫోర్లు, 33 సిక్స్‌లు బాదిన ఈ మ్యాచ్‌లో మొత్తం 529 పరుగులు నమోదు కాగా... శనివారం అభిమానులు పైసా వసూల్ పరుగుల పండగను వీక్షించారు.

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుస విజయాలతో దూసుకెళ్తున్న శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని పంజాబ్ ఖాతాలో ఆరో విజయం చేరింది. శనివారం జరిగిన పోరులో పంజాబ్ 6 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తుచేసింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కేఎల్ రాహుల్ (67 బంతుల్లో 152 నాటౌట్; 16 ఫోర్లు, 9 సిక్స్‌లు) భారీ సెంచరీతో కదం తొక్కగా... నితీశ్ రాణా (44 బంతుల్లో 91; 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. వీరిద్దరు రెండో వికెట్‌కు 220 పరుగులు జోడించడంతో... ఢిల్లీ కొండంత స్కోరు చేయగలిగింది. ఐపీఎల్ చరిత్రలో ఢిల్లీకి ఇదే అత్యధిక స్కోరు. ఈ క్రమంలో ఐపీఎల్‌లో మూడో అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా రాహుల్ నిలిచాడు. అనంతరం లక్ష్యఛేదనలో పంజాబ్ 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 265 పరుగులు చేసింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (26 బంతుల్లో 76; 9 ఫోర్లు, 5 సిక్స్‌లు), శ్రేయస్ అయ్యర్ (36 బంతుల్లో 71 నాటౌట్; 3 ఫోర్లు, 7 సిక్స్‌లు) హాఫ్‌సెంచరీలతో విజృంభించగా... ప్రియాన్ష్ ఆర్య (17 బంతుల్లో 43; 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) దంచికొట్టాడు.

### రాహుల్ రాక్స్...

ఈ సీజన్‌లో తొలిసారి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ ఆరంభం నుంచే... దూకుడుగా ఆడింది. మూడో ఓవర్‌లో నిసాంక (11) వెనుదిరగగా... అక్కడి నుంచి రాహుల్, రాణా మోత మొదలైంది. ఈ జంట వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదడంతో పవర్ ప్లే ముగిసేసరికి ఢిల్లీ 68/1తో నిలిచింది. ఈ క్రమంలో రాహుల్ 26 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకోగా... బార్ట్‌లెట్ వేసిన 12వ ఓవర్‌లో రాణా వరుసగా 6, 4, 4, 4, 4, 6తో 28 పరుగులు రాబట్టాడు. అర్‌ఈ?షదీప్ ఓవర్‌లో 4, 6, 4, 4 కొట్టిన రాహుల్ యాన్సెన్ ఓవర్‌లో మరో రెండు ఫోర్లతో 47 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వైశాక్ వేసిన 16వ ఓవర్‌లో రాహుల్ 6, 6, 6, 4తో విజృంభించాడు. సెంచరీకి సమీపించిన నితీశ్ రాణా భారీ షాట్‌కు ప్రయత్నించి అవుట్ కాగా... రాహుల్ ఐపీఎల్‌లో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు.

### 6 ఓవర్లలో 116 పరుగులు

కొండంత లక్ష్యం ముందున్నా పంజాబ్ ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. ఓపెనర్లు ప్రియాన్ష్ , ప్రభ్‌సిమ్రన్ పోటీపడి బౌండరీలు బాదడంతో స్కోరు బోర్డు రాకెట్‌ను తలపించింది. అక్షర్ వేసిన మూడో ఓవర్‌లో రెండు సిక్స్‌లు ఒక ఫోర్‌తో ఆర్య 20 పరుగులు రాబట్టుకోగా... అఖీబ్ ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్ 3 సిక్స్‌లు బాదాడు. ఐదో ఓవర్‌లో నటరాజన్ 9 పరుగులే ఇవ్వగా... ముకేశ్ వేసిన ఆరో ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్ 6 ఫోర్లు కొట్టాడు. దీంతో పవర్ ప్లే ముగిసే సరికి పంజాబ్ 116 పరుగులు చేసింది. ఆ తర్వాత వీరిద్దరూ స్వల్ప వ్యవధిలో అవుటైనా... శ్రేయస్ మిగిలిన పని పూర్తిచేశాడు.

### శ్రేయస్ క్యాచ్ మిస్

ఈ మ్యాచ్‌లో ఢిల్లీ ఫీల్డింగ్ పేలవంగా సాగింది. విప్రాజ్ నిగమ్ వేసిన 15వ ఓవర్ చివరి బంతికి శ్రేయస్ ఇచ్చిన క్యాచ్‌ను కరుణ్ నాయర్ వదిలేశాడు. అదే ఓవర్‌లో నేహల్ వధేరా (25; 3 ఫోర్లు, 1 సిక్స్) క్యాచ్‌ను ఒడిసి పట్టిన కరుణ్... శ్రేయస్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను నేలపాలు చేశాడు. అప్పటికి పంజాబ్ విజయానికి 31 బంతుల్లో 63 పరుగులు అవసరం కాగా... శ్రేయస్ 29 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. తదుపరి ఓవర్ రెండో బంతికి సైతం శ్రేయస్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను మరోసారి కరుణ్ నాయర్ జారవిడిచాడు. దీన్ని సదీ?వినియోగ పరుచుకున్న అయ్యర్... అదే ఓవర్‌లో 6, 4, 6, 6 కొట్టి సమీకరణాన్ని సులభతరం చేశాడు. నటరాజన్ ఓవర్‌లోనూ 6, 4 బాదిన శ్రేయస్ 26 బంతుల్లో పిఫ్టీ మార్క్ దాటడంతో పాటు... శశాంక్ సింగ్ (19 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్) అండతో జట్టును విజయ తీరాలకు చేర్చాడు. 152 ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ చేసిన స్కోరు. ఐపీఎల్‌లో ఓ భారత బ్యాటర్ చేసిన అత్యధిక వ్యక్తిగత స్కోరు ఇదే. అభిక్ శర్మ (141) రెండో స్థానంలో ఉన్నాడు. ఓవరాల్‌గా క్రిస్ గేల్ (175; 2013లో), మెక్‌కల్లమ్ (158; 2008లో) తర్వాత లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన మూడో బ్యాటర్ రాహుల్.

### ఎన్‌గిడికి గాయం...

పంజాబ్ ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో ప్రియాన్ష్ ఆర్య కొట్టిన బంతిని అందుకునే క్రమంలో ఢిల్లీ ప్లేయర్ ఎన్‌గిడి గాయపడ్డాడు. మిడాఫ్ ప్రాంతంలో బంతిని క్యాచ్ పట్టే క్రమంలో ఎన్‌గిడి కిందపడ్డాడు. దీంతో తల బలంగా నేలకు తాకి అక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే వైద్య బృందం అతడిని పరీక్షించి మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అతడి స్థానంలో విప్రాజ్ నిగమ్ 'కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్'గా మైదానంలోకి వచ్చాడు. కాగా మ్యాచ్ అనంతరం ఎన్‌గిడి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఫ్రాంచైజీ తెలిపింది.

1 ఐపీఎల్‌లో ఇదే (265) అత్యధిక పరుగుల ఛేదన. 2024 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై 262 పరుగుల లక్ష్యాన్ని చేధించిన పంజాబ్ కింగ్స్... ఇప్పుడు దానికంటే కాస్త ఎక్కువ స్కోరును ఛేదించింది. 220 రెండో వికెట్‌కు రాహుల్, నితీశ్ రాణా జోడించిన పరుగులు. ఐపీఎల్‌లో ఏ వికెట్‌కైనా ఇది రెండో అత్యధిక భాగస్వామ్యం. 2016లో విరాట్ కోహ్లి--ఏబీ డివిలియర్స్ జోడీంచిన 229 పరుగుల భాగస్వామ్యం 'టాప్'లో ఉంది. 2 ఈ మ్యాచ్‌లో పంజాబ్ 5.2 ఓవర్లలో 100 పరుగుల మార్క్ అందుకుంది. ఐపీఎల్‌లో ఇది రెండో వేగవంతమైంది. 2024లో ఢిల్లీపైనే సన్‌రైజర్స్ హైదరాబాద్ 5 ఓవర్లలోనే వంద పరుగులు చేసింది. ఓవరాల్‌గా పవర్‌ప్లే (6 ఓవర్లలో) పంజాబ్ 116 పరుగులు చేసి రెండో స్థానంలో ఉంది. సన్‌రైజర్స్ 125తో అగ్ర స్థానంలో ఉంది.

### స్కోరు వివరాలు

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: నిసాంక (సి) ప్రభ్‌సిమ్రన్ (బి) అర్‌ఈ?షదీప్ 11; రాహుల్ (నాటౌట్) 152; నితీశ్ (సి) శ్రేయస్ (బి) బార్ట్‌లెట్ 91; మిల్లర్ (నాటౌట్) 3; ఎక్స్‌ట్రాలు 7; మొత్తం (20 ఓవర్లలో 2 వికెట్లకు) 264. వికెట్ల పతనం: 1-28, 2-248. బౌలింగ్: అర్‌ఈ?షదీప్ 4-0-49-1; బార్ట్‌లెట్ 4-0-69-1; యాన్సెన్ 4-0-45-0; వైశాక్ 3-0-48-0; చాహల్ 4-0-42-0; స్టొయినిస్ 1-0-11-0.

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: ప్రియాన్ష్ ఆర్య (సి) రిజ్వీ 43; ప్రభ్‌సిమ్రన్ (ఎల్బీ) (బి) కుల్దీప్ 76; కూపర్ (బి) కుల్దీప్ 17; శ్రేయస్ (నాటౌట్) 71; నేహల్ (సి) (సబ్) కరుణ్ (బి) విప్రాజ్ 25; శశాంక్ (నాటౌట్) 19; ఎక్స్‌ట్రాలు 14; మొత్తం (18.5 ఓవర్లలో 4 వికెట్లకు) 265. వికెట్ల పతనం: 1-126, 2-132, 3-145, 4-201. బౌలింగ్: అఖీబ్ 2-0-41-0; ముకేశ్ 3-0-55-0; అక్షర్ 4-0-44-1; నటరాజన్ 3.5--0--54-0; కుల్దీప్ 4-0-46-2; విప్రాజ్ నిగమ్ 2-0-24-1.

# వేసవిలో పెరుగు తోడుపెట్టాక పుల్లగా మారకుండా ఉండాలంటే ఇలా చేయాలి..



వేసవి కాలంలో చల్లదనం కోసం పెరుగును ఎక్కువగా ఆహారంలో భాగంగా తీసుకుంటూ ఉంటారు. అలాగే పెరుగుతో మజ్జిగ, లస్సీ వంటి వాటిని తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. అయితే వేసవికాలంలో ఇంట్లో పెరుగు పెట్టడం చాలాసార్లు కష్టంగా అనిపిస్తుంది. సాధారణంగా క్రీమీగా, మృదువుగా ఉండాల్సిన పెరుగు వేడి కారణంగా చాలా త్వరగా పుల్లగా మారిపోతుంది. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో ఫెర్మెంటేషన్ వేగంగా జరుగుతుంది. అయితే ఈ సమస్యకు ఒక చిన్న చిట్కా మంచి పరిష్కారం చూపుతుంది. ఈ చిట్కా పెరుగును తీపిగా మార్చదు కానీ ఫెర్మెంటేషన్ ప్రక్రియను సమతుల్యం చేస్తుంది. సరైన సమయంలో చక్కెర వేసినప్పుడు బ్యాక్టీరియా క్రియాశీలత కొంచెం నియంత్రితమవుతుంది. దీని వల్ల పెరుగు అధికంగా పుల్లగా మారకుండా ఉంటుంది.

### ఫెర్మెంటేషన్ నియంత్రణలో ఉండేలా..


వేసవిలో బ్యాక్టీరియా వేగంగా పెరగడం వల్ల పెరుగు త్వరగా పుల్లగా మారే ప్రమాదం ఉంటుంది. అలాంటి సందర్భంలో కొద్దిగా చక్కెర బఫర్‌లా పనిచేస్తుంది. ఇది ఫెర్మెంటేషన్‌ను పూర్తిగా ఆపదు కానీ నియంత్రణలో ఉంచుతుంది. ఫలితంగా పెరుగు మృదువుగా, సమతుల్య రుచితో తయారవుతుంది. చక్కెర వల్ల పెరుగు టెక్స్చర్ కూడా మెరుగవుతుంది. ఇది సజావుగా సెట్ అవ్వడానికి సహాయపడుతుంది. గింజల్లా కాకుండా సాఫ్ట్‌గా, క్రీమీగా ఉండేలా చేస్తుంది. ముఖ్యంగా వేసవిలో పాలు నాణ్యత తగ్గినప్పుడు లేదా వాతావరణం మారినప్పుడు ఈ చిట్కా మరింత ఉపయోగపడుతుంది. ఇంకొక ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే, పెరుగు ఎక్కువగా పుల్లగా మారకుండా నివారించడం. చక్కెర ఆమ్లత్వాన్ని కొద్దిగా తగ్గించి రుచిని సున్నితంగా చేస్తుంది. దీంతో రోజువారీ ఆహారంలో తినడానికి అనువైన మైల్డ్ టేస్ట్ వస్తుంది.

### ఇలా చేయాలి..

ఈ చిట్కాను ఉపయోగించే విధానం కూడా సులభమే. ముందుగా పాలను వేడి చేసి కొద్దిగా చల్లార్చాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు పాత పెరుగు (స్టార్టర్) వేసి కలపాలి. ఆ తర్వాత ఒక లీటర్ పాలకు సుమారు టీ స్పూన్ చక్కెర వేసి నెమ్మదిగా కలపాలి. తరువాత మూతపెట్టి కదలకుండా ఉంచాలి. అయితే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. ఎక్కువ చక్కెర వేస్తే రుచి మారిపోతుంది. చల్లని కాలంలో ఈ చిట్కా అవసరం ఉండదు. అలాగే చాలా వేడి పాలలో చక్కెర వేయకూడదు. ఇది కల్చర్‌పై ప్రభావం చూపుతుంది. వేసవిలో రాత్రికి పెరుగు పెట్టేటప్పుడు, లేదా పెరుగు త్వరగా పుల్లగా మారుతున్నప్పుడు ఈ చిన్న చిట్కా ఎంతో ఉపయోగపడుతుంది. చిన్న మార్పు అయినప్పటికీ, మంచి రుచితో స్థిరమైన పెరుగు పొందడానికి ఇది సహాయపడుతుంది.



# రూ.1.20 లక్షల సిల్వర్ గౌనులో మలైకా అరోరా స్టన్నింగ్ లుక్!



బాలీవుడ్ గ్లామర్ క్వీన్ మలైకా అరోరా గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. వయసు పెరుగుతున్నా కొద్దీ తన అందాన్ని, ఫిట్‌నెస్‌ను రెట్టింపు చేసుకుంటూ వెళ్తున్న ఈ భామ, తాజాగా మరోసారి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఒక గ్రాండ్ అవార్డుల వేడుకలో వెండి వెలుగులు చిమ్మే ఖరీదైన గౌనులో మెరిసిపోతూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. యాభై ఏళ్లు దాటినా పాతికేళ్ల యువతికి పోటీ ఇచ్చేలా ఉన్న ఆమె లేటెస్ట్ లుక్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

### రెడ్ కార్పెట్ మీద వెండి వెలుగులు:

ఇటీవల జరిగిన 'గ్లోబల్ స్పా అవార్డ్స్ 2026' వేడుకలో మలైకా అరోరా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఆమె ధరించిన వెండి రంగు బాడీకాన్ గౌను అందరి దృష్టిని ఆకర్షించింది. సుమారు ఒక లక్షా ఇరవై వేల రూపాయల విలువైన ఈ మెటాలిక్ డ్రెస్, ఆమె బాడీ షేప్‌కు పర్ఫెక్ట్‌గా సరిపోయింది. డ్రెస్ అంతా అద్దాల పనితనం ఉండటంతో, లైట్ల వెలుతురులో మలైకా ఒక మెరిసే లోహపు విగ్రహంలా కనిపించింది. పాత కాలపు హాలీవుడ్ స్టైల్‌ను, ఇప్పటి ట్రెండ్‌ను కలిపి రూపొందించిన ఈ లుక్ అదిరిపోయిందనే చెప్పాలి.

### సింపుల్ అలంకరణ.. అదిరిపోయే కాన్ఫిడెన్స్:

అంత ఖరీదైన డ్రెస్ వేసుకున్నప్పుడు సాధారణంగా నగలు ఎక్కువగా పెడతారు. కానీ మలైకా మాత్రం చాలా సింపుల్‌గా ప్లాన్ చేసింది. కేవలం పొడవైన కమ్మలు, మెటాలిక్ గాజులు మాత్రమే ధరించి తన లుక్‌ను హుందాగా మార్చేసింది. జుట్టును వదులుగా వదిలేసి, కళ్ళకు మరియు పెదవులకు మాత్రమే హైలైట్ అయ్యేలా తక్కువ మేకప్‌తో కనిపించింది. ఇక ఆమె నడుస్తున్నప్పుడు ఆ గౌనులోని స్లిట్, ఆమె ఆత్మవిశ్వాసం చూసి అక్కడున్న వారంతా ఫిదా అయిపోయారు.

### అందం వెనుక అసలైన రహస్యం:

52 ఏళ్ల వయసులో కూడా ఇంత దృఢమైన శరీరం, మెరిసే చర్మం మలైకాకు ఎలా సాధ్యం అని అందరూ అనుకుంటూ ఉంటారు. దీని వెనుక ఆమె పడే కష్టం అంతా ఇంతా కాదు. క్రమం తప్పకుండా చేసే యోగా, కఠినమైన జిమ్ వర్కౌట్లు మరియు ఆమె పాటించే ఆహార నియమాలే ఆమె ఫిట్‌నెస్ సీక్రెట్. వయసు అనేది కేవలం ఒక నంబర్ మాత్రమేనని, క్రమశిక్షణ ఉంటే ఏ వయసులోనైనా అందంగా ఉండొచ్చని మలైకా ఎంతో మందికి స్ఫూర్తినిస్తోంది.

### ఫ్యాషన్ క్వీన్ అనిపించుకున్న మలైకా:


మలైకా అరోరా ఎప్పుడూ తన ఫ్యాషన్ సెన్స్‌తో కొత్త ట్రెండ్స్ సెట్ చేస్తూనే ఉంటుంది. ఈ వెండి గౌను లుక్ కూడా ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. సాధారణంగా వయసు పెరిగితే ఫ్యాషన్ విషయంలో వెనకడుగు వేస్తారు, కానీ మలైకా మాత్రం అన్ని కట్టుబాట్లను దాటి తన బాడీని ఒక వండర్‌లా మలచుకుంది. ఇక ఈ అవార్డుల వేడుకలో ఆమె చేసిన సందడి చూస్తుంటే, బాలీవుడ్‌లో గ్లామర్ విషయంలో ఆమెను కొట్టేవాళ్లే లేరనిపిస్తోంది. మొత్తానికి మలైకా అరోరా తన సిల్వర్ గౌను లుక్‌తో మరోసారి వార్తల్లో నిలిచింది. ఖరీదైన దుస్తులే కాదు, వాటిని ధరించినప్పుడు ఆమె చూపించే గ్రేస్ కూడా ఆమెకు ప్లస్ అవుతోంది. ఫిట్‌నెస్‌ను ప్రాణంగా ప్రేమించే మలైకా, రాబోయే రోజుల్లో ఇంకెన్ని అదిరిపోయే లుక్స్‌తో మన ముందుకు వస్తుందో చూడాలి. ఏదేమైనా ఈ "సిల్వర్ బ్యూటీ"ని చూసి నేర్చుకోవాల్సింది చాలానే ఉంది!

# తమిళ తంబీలకు ఇచ్చి పడేసిన మాలీవుడ్ బ్యూటీ!



భారతీయ చిత్ర పరిశ్రమలో భాషా పరమైన సరిహద్దులు చెరిగిపోతున్నాయి. ఒక భాషా నటులు మరో భాషలో రాణించడం సర్వసాధారణమైంది. అయితే ఇటీవల తమిళ చిత్ర పరిశ్రమలో మలయాళ నటుల ఆధిపత్యం పెరుగుతోందని స్థానిక నటులకు అవకాశాలు తగ్గుతున్నాయని సోషల్ మీడియాలో కొంత చర్చ నడుస్తోంది. తాజాగా ఈ అంశంపై -ప్రేమలు- ఫేమ్ మమితా బైజు ఘాటుగా స్పందించింది. నటులను భాషా ప్రాతిపదికన చూడటం కంటే వారి ప్రతిభను బట్టి చూడటం ముఖ్యమని అభిప్రాయపడింది. తమిళ సినిమాల్లో మలయాళ నటులను తీసుకోవడంపై వస్తోన్న విమర్శలను సున్నితంగా తిప్పికొట్టింది. సినిమా అనేది కళారూపమని దానికి ఎల్లలు ఉండవంది. ఒక పాత్రకు ఎవరు సరిపోతారో? దర్శకులు నిర్ణయిస్తారని అది కేవలం నటనకు సంబంధించిన విషయమే తప్ప ప్రాంతీయతకు కాదని అభిప్రాయపడింది. ప్రతిభ ఉన్న ఎవరైనా ఎక్కడైనా రాణించొచ్చు అంది. ఇది పరిశ్రమలో ఆరోగ్యకరమైన పోటీని, నాణ్యతను పెంచుతుందని వివరించింది. సినిమా రంగంలో సరిహద్దులను చెరిపేయడమే అసలైన విజయమని మమితా భావిస్తోందని ఆమె మాటలే స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుతం పాన్-ఇండియా ట్రెండ్ నడుస్తోన్న తరుణంలో నటులు కంఫర్ట్ జోన్ నుండి బయటకు వచ్చి విభిన్న భాషల్లో నటించడంతో కొత్త రకమైన కంటెంట్ పుట్టుకొస్తుందని తెలిపింది. మలయాళ నటులు తమిళంలో నటించడం వల్ల రెండు పరిశ్రమల మధ్య సాంస్కృతిక మార్పిడి జరుగుతుందని ఇది ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని అభిప్రాయపడింది. మమితా బైజు మలయాళ పరిశ్రమ నుండి వచ్చిన నటి అన్న సంగతి తెలిసిందే. -ప్రేమలు- సినిమాతో తెలుగు, తమిళ ప్రేక్షకులకు ఎంతో దగ్గరైంది. అమ్మడి నటనకు, హావభావాలకు భాషతో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాల ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. నటుడికి ప్రేక్షకుల ప్రేమ లభించినప్పుడు వారు ఏ భాషకు చెందిన వారు అనేది అనవసరమైన చర్చగా పేర్కొంది. భాష, ప్రాంతం ఇంకా ఏవోవో? అనుకుంటే వాటితో సాధించేది ఏదీ ఉండదని చెప్పుకొచ్చింది. ప్రతిభను గుర్తించే విషయంలో దక్షిణాది ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారని కొనియాడింది. పరిశ్రమలో వస్తోన్న మార్పులను సానుకూల దృక్పథంతో చూడాలని కోరింది. మలయాళ నటులే కాదు, తమిళ నటులు కూడా మలయాళంలో లేదా తెలుగులో నటిస్తున్నారని ఇది ఆయా పరిశ్రమలకు మంచి వాతావరణం కల్పించడం లాంటిందంది. సినిమాల నాణ్యత పెరగడానికి, విభిన్న రకాల కథలు రూపొందడానికి ఇలాంటి క్రాస్-కల్చరల్ కాస్టింగ్ ఎంతో అవసరమని నొక్కి చెప్పింది. ఈ అంశంపై ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి సహా చాలా మంది నటులు ఎంతో పాజిటివ్ గా స్పందించారు. అన్ని భాషల నటులు కలిసి పనిచేసినప్పుడే మంచి చిత్రాలతో పాటు మార్కెట్ కూడా బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

# 14 రోజులపాటు రోజూ ఒక కోడిగుడ్డును తింటే శరీరంలో కనిపించే మార్పులు ఇవే..!



గుడ్లు రోజువారీ ఆహారంలో అత్యంత సాధారణంగా ఉపయోగించే పదార్థాల్లో ఒకటి. వీటిని తేలికగా వండుకోవచ్చు, ఎన్నో వంటకాలతో కలిపి తినవచ్చు, ముఖ్యంగా ప్రోటీన్ కోసం చాలా మంది గుడ్లపై ఆధారపడుతుంటారు. కొందరికి ఇవి ప్రతి రోజు బ్రేక్‌ఫాస్ట్‌లో తప్పనిసరి కాగా, మరికొందరికి కొలెస్ట్రాల్ గురించి సందేహాలు ఉంటాయి. అయితే గుడ్లు కేవలం సులభమైన ఆహారమే కాదు, ఇవి శరీరానికి అవసరమైన అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మెదడు పనితీరు, శక్తి స్థాయిలు, చర్మం, జుట్టు, కంటి ఆరోగ్యం వంటి అంశాల్లో కూడా గుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇక 14 రోజుల పాటు గుడ్లను ప్రతిరోజూ తింటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

### మెదడు పనితీరుకు, కళ్ల ఆరోగ్యానికి..

మొదటగా మెదడు పనితీరు మెరుగుపడుతుంది. గుడ్లలో కోలిన్ అనే పోషకం అధికంగా ఉంటుంది. ఇది మెదడులో అసెటైల్కోలిన్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్ తయారీలో సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహకరిస్తుంది. రెండవది, కొలెస్ట్రాల్ సమతుల్యం మెరుగుపడే అవకాశం ఉంటుంది. గుడ్లు కొలెస్ట్రాల్ పెంచుతాయని భావన ఉన్నప్పటికీ, చాలా మందిలో ఇవి హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) స్థాయిలని పెంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది గుండె ఆరోగ్యానికి ఉపయోగకరం. మూడవది, కంటి ఆరోగ్యానికి గుడ్లు మేలు చేస్తాయి. గుడ్ల పచ్చసొనలో లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి హానికరమైన బ్లూ లైట్ నుంచి కళ్లను రక్షించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలికంగా కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి.

### జుట్టు, చర్మం సంరక్షణకు..

నాలుగవది, జుట్టు, చర్మం, గోర్లు ఆరోగ్యంగా ఉండటానికి గుడ్లు సహాయపడతాయి. గుడ్లలో సల్ఫర్ కలిగిన అమినో ఆమ్లాలు ఉంటాయి. ఇవి కెరాటిన్ అనే ప్రోటీన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. దీంతో జుట్టు బలంగా, చర్మం ఆరోగ్యంగా, గోర్లు దృఢంగా మారుతాయి. ఇలా 14 రోజుల పాటు గుడ్లు తీసుకోవడం వల్ల శరీరంలో అనేక మంచి మార్పులు జరుగుతాయి. ఇక గుడ్లు తినని వారు కూడా ప్రత్యామ్నాయంగా కొన్ని ఆహారాలను తీసుకోవచ్చు. వెజిటేరియన్ల కోసం సోయా ఆధారిత ఆహారాలు మంచి ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు. టోఫు, టెంపె, ఎడమామే వంటి పదార్థాలు గుడ్లకు దగ్గరైన ప్రోటీన్ వనరులుగా పనిచేస్తాయి. సమతుల ఆహారంలో భాగంగా గుడ్లను తీసుకుంటే అవి శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. మెదడు పనితీరు, గుండె ఆరోగ్యం, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో గుడ్లు ఉపయోగకరంగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

## 'పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ గ్యాస్‌పై వదంతులు నమ్మొద్దు'




హైదరాబాద్: తెలంగాణలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాకు నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఎటువంటి అపోహలకు గురి కావద్దని సూచించారు. రోజుకి 9,574 కిలోలీటర్ల పెట్రోల్, 14,457 కిలో లీటర్ల డీజిల్ మొత్తం 24 వేల కిలో లీటర్ల పైగా పెట్రోల్, డీజిల్‌ను బంకుల ద్వారా వాహనదారులకు పోస్తున్నట్లు తెలిపారు. అలాగే వినియోగదారులకు 2 లక్షల 22 వేల కు పైగా ఎల్‌పీజీ గ??యాస్ సిలిండర్లు డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్,డీజిల్ సరఫరా, గ్యాస్ డెలివరీలపై పౌర సరఫరాల శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1967కు ఫోన్ చయొచ్చని కోరారు. కాగా, రెండు రోజులపాటు బంకుల్లో పెట్రోల్, డీజిల్ ఉండదన్న వదంతులతో ఖమ్మం నగరంలో వాహనదారుల పెట్రోల్ బంకల ముందు క్యూ కట్టారు. రాత్రి నుంచి వాహనదారులు పెట్రోల్ బంకుల ముందు నిలబడుతున్నారు. కొన్ని బంకులు మూసివేసి ఉండటంతో వాహనదారుల్లో ఆందోళన మొదలై బంకుల ముందు క్యూ కడుతున్నారు. పెట్రోల్, డీజిల్ దొరకదని అపోహలతో కొంతమంది వ్యక్తులు క్యాన్లలో నింపుకుని పోతున్న వీడియోలు వైరల్‌గా మారాయి. కొన్ని రోజుల ?క్రితం హైదరాబాద్ సహా పలు నగరాల్లోనూ ఇటువంటి ఘటనలే చోటుచేసుకున్న విషయం తెలిసిందే.

## 'రేవంత్ పేరు చెప్పాలంటేనే మొహం తిప్పుకుంటున్నారు'



హైదరాబాద్: దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు అంతా ముందుకు వస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆదివారం హుజూర్ నగర్ నియోజకవర్గం నుంచి పలువురు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో హుజూర్ నగర్‌లో భారీగా ఓట్లు వచ్చాయి. దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు అంతా ముందుకు వస్తున్నారు. హుజూర్‌నగర్‌లో గతంలో ఎమ్మెల్యే పార్టీ మారినా కార్యకర్తలు మారలేదు. కేసీఆర్ నాయకత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి. హుజూర్ నగర్ నియోజకవర్గంలో అనామకుడైన సైదిరెడ్డిని గెలిపించాం. 2023 శాసన సభ ఎన్నికల్లో ఓడిపోగానే పార్టీని వదిలిపెట్టి పోయారు. హుజూర్ నగర్‌లో దుర్మార్గమైన కాంగ్రెస్ వైఖరీని బీఆర్ఎస్ శ్రేణులు పోరాట స్ఫూర్తితో ఎదుర్కొంటున్నారు. సైదిరెడ్డి ఆయన సొంత ఊరులో సర్పంచ్‌ని గెలిపించుకోలేక పోయారు. ఆనాడు జలదృశ్యంలో గులాబీ జెండా ఎగిరింది. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగిరి 25 యేండ్లు పూర్తి చేసుకొని 26 వసంతంలోకి అడుగుపెడుతోంది. దేశంలో ఏ పార్టీకి లేని విశిష్టత ఒక్క బీఆర్ఎస్ పార్టీకే ఉంది. సీఎం రేవంత్‌రెడ్డికి ఐడెంటిటీ క్రైసిస్ ఉంది.. అందుకే కేసీఆర్‌ను విమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి పేరును ఎవరూ గుర్తు పెట్టుకోవడం లేదు. రేవంత్ పేరు చెప్పాలంటేనే మొహం తిప్పుకుంటున్నారు. గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది. ఒక్కొక్క కాంగ్రెస్ నేత కమల్‌హాసన్‌ను మించి యాక్టింగ్ చేస్తున్నారు. వంద రోజుల్లోనే గ్యారెంటీలు అమలు చేస్తామని నమ్మించారు. బాండ్లు పేపర్లు రాసి, దేవుడి మీద ఒట్టు వేశారు. 420హామీలు, 13 డిక్లరేషన్లు ఏమయ్యాయి?. మాటలు ఆకాశన్నంటాయి.. చేసింది మాత్రం సున్నా.. కాంగ్రెస్‌కు ఓటేసి తప్పు చేశామని నల్గొండ రైతులు చెబుతున్నారు'అని తెలిపారు.

## పాక్ ప్రధానితో ఇరాన్ ఫోన్ కాల్..



ఇస్లామాబాద్: ఇరాన్, అమెరికా మధ్య చర్చల సందర్భంగా హైడ్రామా చోటుచేసుకుంది. చర్చల కోసం పాకిస్థాన్ వెళ్లిన ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ అమెరికా ప్రతినిధులు రాకముందే ఒమన్ బయల్దేరి వెళ్లిపోయారు. దీంతో శాంతి చర్చలకు తన ప్రతినిధులను ఇస్లామాబాద్‌కు పంపించడం లేదని ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో అమెరికాతో శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక కామెంట్స్ చేశారు. పెజెష్కియాన్ తాజాగా పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన శాంతి చర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. అలాగే, ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన కుండబద్దలు కొట్టారు. కాగా, ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షలను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇస్లామాబాద్ నుంచి వెళ్లిపోయిన తర్వాత ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు. ఇప్పటికే తాము ఒక ఫ్రేమ్ వర్క్‌ను పాకిస్తాన్?కు అందించామని తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఇది ఒక మంచి మార్గమని ఆయన చెప్పారు. అయితే, శాంతి చర్చలపై అమెరికాకు నిజంగా ఆసక్తి ఉందా? అన్నది అనుమానమేనని ఆయన చెప్పుకొచ్చారు. ప్రస్తుతం అబ్బాస్ అరాగ్చీ ఒమన్ పర్యటనలో ఉన్నారు. అయితే, చర్చల కోసం ఆయన తిరిగి పాకిస్తాన్ వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తున్నాయి.

## పార్టీని వీడిని ఏడుగురు ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలి

### – రాజ్యసభ ఛైర్మన్‌కు ఆప్ వినతి




న్యూఢిల్లీ : అశోక్ కుమార్ మిట్టల్, రాఘవ్ చద్దాతోపాటు ఏడుగురు ఆప్ ఎంపీలు బిజెపిలో వీలైనమనట్లు శుక్రవారం ప్రకటించారు. తాజాగా ఈ ఎంపీలందరిపై అనర్హత వేటు వేయమని ఆప్ ఎంపి సంజయ్ సింగ్ ఆదివారం రాజ్యసభ ఛైర్మన్ సి. పి రాధాకృష్ణన్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఇటువంటి ఫిరాయింపులు ముఖ్యంగా పంజాబ్‌లో ప్రజల తీర్పుకు ద్రోహం చేయడమే కాకుండా, రాజ్యాంగ స్ఫూర్తికి కూడా విరుద్ధమని– ఆయన ఆరోపించారు. పార్టీని వీడిన ఏడుగురిలో ఆరుగురు పంజాబ్ కు చెందినవారే. ఈ విషయంపై సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, మాజీ లోక్‌సభ సెక్రటరీ జనరల్ సహా రాజ్యాంగ నిపుణులను ఆప్ సంప్రదించింది. చట్టం ప్రకారం బిజెపిలో విలీనమైన ఈ ఎంపీలు అనర్హతకు గురవుతారని వారు స్పష్టం చేశారు. ఈ సభ్యులు ఆమ్ ఆద్మీ పార్టీ చేత ఎన్నికై, ఆ తర్వాత పార్టీని వీడి మరో పార్టీలో చేరారు. ఇది పంజాబ్ ప్రజలకు, అలాగే భారత రాజ్యాంగానికి చేసిన ద్రోహం," అని ఆయన అన్నారు.

# ఫిరాయింపుతో పునీతులు!



మూడింట రెండొంతుల మంది రాజ్యాంగ నిబంధనల ప్రకారం బిజెపిలో విలీనం అవుతున్నామని చెప్పడంతోపాటు రాఘవ్ చద్దా ప్రధాని నరేంద్రమోడీపై ప్రశంసలు కురిపించడం షరా మామూలే! ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఏ పార్టీకి చెందిన సభ్యులైనా వ్యక్తిగతంగా రాజీనామా చేసి వేరే పార్టీలో చేరితే వారి పదవి పోతుంది కాని, పార్టీకి చెందిన మొత్తం సభ్యుల్లో మూడింట రెండొంతుల మంది మరో పార్టీలో విలీనమైతే వారిపై అనర్హత వేటు పడదు. రాజ్యసభలో ఆప్‌కు మొత్తం పది మంది సభ్యులుండగా, అందులో ఏడుగురు బిజెపిలోకి ఫిరాయించడంతో తమ ఎంపి పదవులను కాపాడుకోవడంతోపాటు బిజెపికి రాజ్యసభలో బలం పెంచారు. ఆ విధంగా బిజెపి బలం పెరగడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలు సహకరించాయన్నమాట. ఫిరాయించిన ఏడుగురిలో ఆరుగురు పంజాబ్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నవారే. మరో పది నెలల్లో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో అక్కడి ఆప్ ప్రభుత్వానికిది పెద్ద రాజకీయ సవాలుగా మారింది. పంజాబ్ ప్రజలకు బిజెపి మరోసారి వెన్నుపోటు పొడిచిందన్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాటలు అక్షర సత్యాలు. గతంలో మాజీ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ వంటి ఫిరాయింపుదార్లను ముందుపెట్టినా బిజెపికి పరాభవం తప్పలేదు. ఇప్పుడూ పంజాబ్ ప్రజలు అలాగే వ్యవహరించక మానరు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతిపక్ష పార్టీల నేతలపై ఇడి, సిబిఐ, ఐటి, ఎన్ఐఎ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి, తద్వారా ఆయా నేతలను తమ పార్టీలో చేర్చుకోవడం బిజెపికి అలవాటుగా మారింది. అలా కాకపోతే ఆయా ప్రాంతీయ పార్టీలను చీల్చి వారే వేరు కుంపటి పెట్టుకున్నట్టు నటింపజేస్తుంది. 2014 నుంచి ఎన్నికల్లో ప్రజల ఓట్లతో తాను నేరుగా గెలవలేని రాష్ట్రాల్లో బిజెపి అనుసరిస్తున్న కుటిల నీతి ఇదే! ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించే ఇటువంటి దుర్విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి. కమలనాథుల కుట్రలను వమ్ము చేయాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి!

కమలం పార్టీ పాలనలో సాగుతున్న ఫిరాయింపులతో ప్రజాస్వామ్యం పరిహాసం పాలవుతోంది. ఇడి, సిబిఐ వంటి కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు దాడులు చేయడం...నిందితులుగా ఆరోపించబడినవారు ఆ తరువాత అధికార పార్టీలో చేరి తమ పంకిలాన్ని కడిగేసుకుని 'పునీతుల'వుతున్నారు. ఆ క్రమంలో తాజాగా ఆప్ రాజ్యసభా పక్షం విలీనం సంభవించింది. రాఘవ్ చద్దా దుర్బుద్ధిని గమనించిన ఆప్ ఆయనను రాజ్యసభలో డిప్యూటీ లీడర్ పదవి నుంచి తప్పించింది. దాంతో రాఘవ్ చద్దా ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు ఆప్‌లో చాలా కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని హెచ్చరించడం ఈ పరిణామాలకు సూచిక. డిప్యూటీ లీడర్ పదవిని పొందిన అశోక్ కుమార్ మిట్టల్ నివాసంలోనూ ఆయన సంస్థ (లవ్లీ యూనివర్శిటి)కి సంబంధించిన తొమ్మిది ప్రదేశాలలో ఈ నెల 15న ఇడి సోదాలు నిర్వహించింది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఎఫ్ఇఎంఎ) కింద మిట్టల్, ఆయన కుమారుడిపై మనీ లాండరింగ్ కేసులో దర్యాప్తు చేస్తున్నామన్నారు. సరిగ్గా పది రోజులు తరువాత ఆయన సహా ఏడుగురు ఎంపీలు ఆప్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరారు. గత కొంత కాలంగా ఆప్‌తో విభేదిస్తున్న ఆ పార్టీ ఎంపీ స్వాతి మాలివాల్ ఒంటరిగా బయటకు వస్తే పదవి పోతుందని భావించి వేచి చూసి ఇప్పుడు వారితో చేతులు కలిపారు. మిట్టల్ పై గానీ ఈ ఏడుగురికి సంబంధించిన వారెవరిపైనా ఇక కేంద్ర దర్యాప్తు సంస్థల నీడ కూడా పడదు. కమల తీర్థం పుచ్చుకోవడంతోనే వారంతా పునీతులైపోతారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి పూరీ వంటి అనేక మంది ఈ బాపతు ఫిరాయింపుదారులే కదా! అయితే ఫిరాయింపులవంటి వక్ర మార్గాల్లో అధికారాన్ని నిలబెట్టుకున్నప్పటికీ వారు ప్రజల ముందు పలుచన కాక మారరు. ఆప్ రాజ్యసభ సభ్యుల్లో

# ఒఆర్ఆర్ ఒత్తిళ్లు !

రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఒత్తిళ్లకు గురి చేయడం సబబు కాదు. అమరావతి కోసం తొలి దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతులకు డెవలప్ చేసిన ప్లాట్లు ఇప్పటికీ ఇవ్వలేదు. భూ యజమానులకు కౌలు, పేదలకు పింఛన్లు సరిగా అందడం లేదు. ఇబ్బందులిలా వుండగానే ఏలినవారు రెండవ దశ, అనంతరం మరింత విస్తరించడానికి భూములు సమీకరిస్తామని ఊరూరా తిరుగుతుంటే అన్నదాతల గుండెలు గుభిల్లుమంటున్నాయి. ఇప్పుడది చాలదన్నట్టు 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 189 కిలోమీటర్ల పొడవున 250 మీటర్ల వెడల్పుతో ఔటర్ రింగురోడ్డు (ఒఆర్ఆర్) నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో గుంటూరు, ఎన్‌టిఆర్, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ప్రభావిత ప్రాంతాల రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పరిటాల నుండి ఇబ్రహీంపట్నం వరకూ కృష్ణానదికి సమీపంగా ఒఆర్ఆర్ నిర్మిస్తామంటూ అక్కడి భూయజమానులతో ఇటీవల అధికారులు చెప్పగా ఇప్పటికే మూడు సార్లు భూసేకరణ కింద భూమిని కోల్పోయామనీ, ప్రభుత్వానికి ఇంకెన్నిసార్లు భూములివ్వాలని రైతులు అభ్యంతరం తెలపడాన్ని ఎవరూ తప్పుబట్టలేరు. దేశంలో అనేక ముఖ్య నగరాల్లో ఒఆర్ఆర్, జాతీయ రహదారులు 70 మీటర్ల వెడల్పుతో నిర్మించగా అమరావతి రింగురోడ్డును 250 మీటర్ల వెడల్పుతో నిర్మించే ప్రతిపాదన సరి కాదు. రైతుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్ఎఐ) డిపిఆర్ కూడా సిద్ధం చేసి, ముందుకు పోతుండడం దారుణం. ఒఆర్ఆర్ ప్రతిపాదిస్తున్న మండలాలు, గ్రామాల పరిధిలో భూములు చాలా విలువైనవి. రైతులు, కూలీల జీవనం వాటిపైనే ఆధారపడి ఉంది. ఆ భూముల విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల నుండి రెండుకోట్ల వరకూ ఉంటుంది. భూములు కోల్పోయే రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా కొన్ని గ్రామాల్లో సచివాలయాల ముందు భూముల సేకరణకు సంబంధించి సర్వే నెంబర్లు, ఎల్‌పి నెంబర్లు సేకరించే భూమి విస్తీర్ణం వంటి వివరాలతో నోటీసులు అతికించారు. ఇందులో ఏ రైతు భూమిని ఎంత విస్తీర్ణం ప్రభుత్వం సేకరించబోతోంది వంటి వివరాలు రైతుల వారీగా లేకపోవడం చట్ట విరుద్ధం. ప్రభుత్వం పత్రికల్లో చేసిన ప్రకటన, సచివాలయాల్లో వేలాడదీసిన పత్రాలు పారదర్శకంగా లేకపోవడంతో రైతులు భయాందోళనల్లో ఉన్నారు. 2013



భూసేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి సామాజిక ప్రభావ అంచనా వివరించి రైతులు, ప్రజల సమ్మతి పొందడం అవసరం. అటువంటి చట్టబద్ధమైన ప్రక్రియ అమరావతి ఔటర్‌రింగురోడ్డు ప్రతిపాదిత గ్రామాల్లో ఇప్పటి వరకూ ఎక్కడా చేపట్టకపోవడం ప్రభుత్వానికి తగదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల రేటుకు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్న రైతుల కోర్కె ఎంతో సమంజసమైనది. ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే భూముల విలువలు ఎంతగానో పెరుగుతాయని భూ సమీకరణకు రైతులను అంగీకరింపజేయడానికి చెప్పిన ఏలికలు ఆ రైతులకు ఇప్పటి మార్కెట్ విలువనైనా పరిహారంగా చెల్లించాలి కదా! ఒఆర్ఆర్‌లో భూమి కోల్పోతున్న ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 71 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కొత్తగా జాతీయ రహదారి వేయాలనుకున్న ప్రాంతం కృష్ణానది బఫర్‌జోన్లో ఉందని, గతంలో వరదలు వచ్చిన సమయంలో పెద్దఎత్తున ముంపునకు గురయ్యాయని, నీటి ఒత్తిడి కూడా ఎన్‌టిఆర్ జిల్లావైపు ఉంటోందని, వరదలు వచ్చిన సమయంలో నష్టం ఎక్కువగా ఉండటంతోపాటు రోడ్డుకు దక్షిణభాగంలో ఉండే గ్రామాలన్నీ మునిగిపోతాయని ధర్మాసనం ఎదుట మొరపెట్టుకున్నారు. అన్నదాతల వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆర్అండ్‌బి, జలవనరులు, ఎన్‌హెచ్ఎఐ అధికారులను ఆదేశించింది. అభివృద్ధి పేరిట భారీగా భూములు గుంజుకుంటున్న ప్రభుత్వం ఇప్పటికైనా విచక్షణతో వ్యవహరించడం అవసరం. ఒఆర్ఆర్ ను 70 మీటర్లకే పరిమితం చేయడం విజ్ఞతగా ఉంటుంది. భూమి కోల్పోయే రైతులను, నష్టపోయే ప్రజలను భాగస్వాములను చేసి వారి ఆమోదంతోనే ముందుకు వెళ్లడం అన్ని విధాలా మంచిది.

# రాష్ట్రంలో కర్కోటకుడి పాలన



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 'తెలంగాణ రాష్ట్ర సేన' (టీఆర్ఎస్) పేరిట కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం కొత్త పార్టీ పేరు, జెండా, ఎజెండాపై కవిత ప్రసంగించారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పి సామాజిక రథ చక్రం విరిగి ముక్కలైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మను కోల్పోయిందని, కేసీఆర్ మన మనిషిలా కాకుండా 'మర మనిషి'లా తయార య్యాడన్నారు. బీఆర్ఎస్ కుటుంబ పాలనలో తాను భాగస్వామిగా ఉండటం పట్ల క్షమాపణలు కోరారు. తన తప్పును సరిదిద్దుకునేందుకు కొత్త పార్టీతో ప్రజల ముందుకొస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ కుటుంబ పాలన, బంధుప్రీతి, అవినీతి, అవినీతిపై పాంచజన్యం పూరిస్తున్నట్లు కవిత ప్రకటించారు. ముఖ్యాంశాలు ఆమె మాటల్లోనే...

### ఈనాటి కేసీఆర్ మర మనిషి..

'గుంటనక్కలు, తోడేళ్ల నడుమ ఖైదీ అయిన కేసీఆర్ ఇప్పుడు మన మనిషి కాదు.. మారిన మనిషి, ఆత్మలేని మర మనిషి. ప్రజలకు కష్టాలు వచ్చినా ఆ సారు.. రారు. గుంటనక్కలు, తోడేళ్ల నడుమ బందీ అయ్యారు. తెలంగాణ ప్రజలను పట్టించుకోకుండా జాతీయ పార్టీ అంటూ పంజాబ్, గుజరాత్, బిహార్‌కు వెళ్లారు. కేసీఆర్‌కు తెలంగాణ వచ్చిన తర్వాత అధికారం ముందు ప్రజల మీద మమకారం పోయిందా. కేసీఆర్ నాకు తండ్రి అయినా రాజకీయ పరిణతి కోల్పోయి మాట్లాడుతున్నారు, కేటీఆర్‌కు పెద్దగా ఏమీ తెలియదు. ప్రజలు తప్పు చేశారని అంటున్న కేసీఆర్.. రాష్ట్రంలో కర్కోటకుడి పాలన నడుస్తున్నా బయటకు రావడం లేదు. నా ప్రశ్నలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పకపోతే ప్రజలే మిమ్మల్ని బయటకు లాగి చెప్పిస్తారు.

### ఉద్యమకారులకు జరిగిందే నాకు జరిగింది

'నాడు ఉద్యమకారులకు జరిగిందే.. ఇప్పుడు నాకు జరిగింది. కేసీఆర్ కోసం ఇళ్లు, భూములు అమ్ముకున్న వాళ్లు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు. మనల్ని లాఠీలతో కొడితే తల్లి కోడిలా కాపాడుకోవాల్సిన కేసీఆర్ ఎక్కడ పోయిండు. అవినీతి పేరిట నన్ను సస్పెండ్ చేసి అవినీతి చేసిన పందికొక్కులను పక్కన పెట్టుకున్నారు. అందుకే కేసీఆర్‌కు ఎదురు నిలిచి కొట్లాడేందుకు పార్టీతో వస్తున్నా. ఇక ముందున్నది ముసళ్ల పండుగ. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల కలలు నిజం కాలేదు. రాజకీయ శక్తితో ప్రజాపోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణను సాధిస్తాం. బీఆర్ఎస్ అనే పార్టీ తెలంగాణ ఆత్మ కోల్పోయింది. అందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. తెలంగాణలోని మూడున్నర కోట్ల మందికి ఒక అమ్మలాగా పరిణితి చెందాలని అనుకుంటున్నా.

### రాష్ట్రంలో కర్కోటకుడి పాలన

రాష్ట్రంలో ఒక కర్కోటకుడి పాలన నడుస్తోంది. వెలుగుమట్లలో అనుమతులు ఉన్న ఇళ్లను కూలగొడితే గర్భిణికి అబార్షన్ అయింది. గురుకులాల్లో విషం పెట్టి పిల్లలను చంపితే సీఎం పట్టించుకోవడం లేదు. కర్ల రాజేశ్ మృతికి కారకులపై హోంమంత్రిగా ఉన్న సీఎం రేవంత్ కేసులు కూడా పెట్టించలేకపోయారు. కాంగ్రెస్ మీద కచ్చితంగా మనమే పోరాటం చేస్తాం. ఇప్పుడు మనమే ప్రధాన ప్రతిపక్షం. రెండేళ్ల తర్వాత అధికారంలోకి వస్తాం. రాహుల్‌ను ప్రధాని చేసేందుకు కాంగ్రెస్, పెద్దసారును ఫామ్‌హౌజ్‌కు పరిమితం చేసి చిన్నసారును సీఎం చేసేందుకు బీఆర్ఎస్, దేశంలో సామాజిక న్యాయాన్ని ఖతం చేసేందుకు బీజేపీ పనిచేస్తున్నాయి. తెలంగాణ రావడం ఇష్టంలేని బీజేపీ రాష్ట్ర ఏర్పాటును భారత్ పాక్ విభజనతో పోలుస్తున్నా రాష్ట్ర బీజేపీ బానిస ఎంపీలు మాట్లాడటం లేదు.

### పాంచజన్యం పూరిస్తున్నా..

తెలంగాణ రాష్ట్ర సేన ఐదు అంశాలపై పాంచజన్యం పూరిస్తోంది. ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తాం. ఊరికో బడి, తరగతికో ఉపాధ్యాయుడు ఉండేలా చూస్తా. మీ అమ్మలా జేబు చూడకుండా కడుపు చూస్తా. ప్రభుత్వ కార్యాలయాల్లో రైతులను గౌరవించే వ్యవస్థ ఉంటుంది. యువతకు రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు ఉపాధి కోసం ఆర్థిక సాయం అందిస్తా. అధికారంలోకి వస్తే ఒకే నోటిషికేషన్ ద్వారా 4 లక్షల ఉద్యోగాలు, ఉద్యమకారుల కోసం లక్ష సూపర్ న్యూమరరీ పోస్టులు సృష్టిస్తాం. సామాజిక న్యాయ తెలంగాణ సాధన కోసం పనిచేస్తాం' అని కవిత చెప్పారు.

### పసుపు.. నీలం.. ఆకుపచ్చ

కల్వకుంట్ల కవిత శనివారం తన కొత్త పార్టీ పేరుతోపాటు జెండాను కూడా ఆవిష్కరించారు. పార్టీ జెండాలో పసుపు, నీలం, అకుపచ్చ రంగుల్లో పార్టీ జెండా మధ్యలో తెలంగాణ భౌగోళిక చిత్రపటం పొందు పరిచారు. జెండా మధ్యలో ఇంగ్లిషు అక్షరాల్లో టీఆర్ఎస్ పేరును చేర్చారు. సుమారు 50 నిమిషాలపాటు కవిత ప్రసంగం సాగింది. కార్యకర్తలు ఇచ్చిన పాంచజన్యం (శంఖం)ను పూరించారు. సభలో పాల్గొనేందుకు వచ్చిన వారు ఏఐ టెక్నాలజీ సాయంతో గ్రీన్‌మ్యాట్‌పై కవితతో కలిసి ఉన్నట్లుగా ఫొటోలు దిగారు. కవిత కుమారుడు ప్రజల మధ్య కూర్చొని తల్లి ప్రసంగాన్ని ఏకాగ్రతతో వింటూ కనిపించారు. రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన కార్యకర్తలు, సింగరేణి కార్మికులు సహా అన్నీ వర్గాల ప్రజలు ముఖ్యంగా మహిళలు, యువత నడుమ సభ ఉత్సాహభరితంగా సాగింది. 'టీ' ఆకారంలో ఏర్పాటు చేసిన సభా వేదిక ప్రజలను ఆకర్షించింది. సభకు వచ్చిన ప్రతినిధులకు తెలంగాణ వంటకాలతో భోజనాలు పెట్టారు.

# సింపుల్ వాక్.. కట్టిపడేస్తున్న జాన్వీ కపూర్!

## తాజాగా మరో ఈవెంట్ లో పాల్గొని..






ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ... దివంగత నటీమణి , అందాల తార శ్రీదేవి ప్రముఖ బాలీవుడ్ నిర్మాత బోణీకపూర్ వారసురాలు జాన్వీ కపూర్ గురించి పరిచయాల ప్రత్యేకంగా అవసరం లేదు. అందం అభినయంతో గ్లామర్ ఒలకబోస్తూ ప్రేక్షక లోకాన్ని ఫిదా చేస్తున్న ఈ అమ్మడు తల్లి తర్వాత అంతటి రేంజ్ దక్కించుకోవడానికి తెగ ప్రయత్నాలు చేస్తోంది. బాలీవుడ్ లోనే సినిమాలు చేయకుండా తన టాలెంట్ ను తన క్రేజ్ ను దేశవ్యాప్తంగా విస్తరించడానికి ఇప్పుడు సౌత్ సినిమాలలో కూడా అవకాశాలు అందుకుంటూ బిజీగా మారింది. అంతేకాదు ఫ్యాషన్ వీక్ లలో కూడా సందడి చేస్తున్న ఈమె.. తాజాగా మరో ఈవెంట్ లో పాల్గొని..తన డ్రెస్సింగ్ స్టైల్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ.

అసలు విషయంలోకి వెళ్తే.. ఇటీవల జరిగిన ఫెంటీ ఈవెంట్ లో జాన్వీ కపూర్ మైక్రో మినీ డ్రెస్ లో కనిపించే సందడి చేసింది. తన బోల్డ్ డ్రెస్సింగ్ స్టైల్ తో గ్లామర్ ను ఒలకబోసింది. అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్ కి పేరు గాంచిన ఈ ముద్దుగుమ్మ.. తరచుగా తన స్టైల్ తో అందరి దృష్టిని ఆకర్షిస్తూ.. ఇప్పుడు ఈ ఈవెంట్లో హీట్ కూడా పెంచేసింది. ఇక జాన్వీ కపూర్ ధరించిన డ్రెస్ విషయానికి వస్తే.. మెత్తటి కౌల్ నెక్ లైన్ తో కూడిన హాఫ్ షోల్డర్, డ్రేప్డ్ వైట్ టాప్ ను ధరించింది. అసమానమైన సిల్హౌట్ ఒక ఆధునిక శిల్పకళాత్మకమైన రూపాన్ని జోడించింది అనడంలో సందేహం లేదు. శాటిన్ లాంటి ఫ్యాబ్రిక్ చూపరులకు విలాసవంతమైన అనుభూతిని అందిస్తోంది. మొత్తానికి అయితే ఈమె ఈ ఈవెంట్లో తన డ్రెస్సింగ్ స్టైల్ తోనే కాదు సింపుల్ వాక్ తో అందరి హృదయాలను దోచుకుంది. మొత్తానికి అయితే జాన్వి కపూర్ లేటెస్ట్ ఔట్ ఫిట్ అందరిని ఆకట్టుకుంది అనడంలో సందేహం లేదు.

జాన్వీ కపూర్ విషయానికి వస్తే.. 2018లో ధడక్ అనే సినిమా ద్వారా సినీ రంగంలోకి అడుగు పెట్టింది. ఘోస్ట్ స్టోరీస్ సినిమాతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్న జాన్వి కపూర్ 2024 వరకు హిందీలోనే సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. తన తల్లి కోరిక మేరకు జూనియర్ ఎన్టీఆర్ తో తన తొలి తెలుగు సినిమా చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర మొదటి భాగంలో నటించి పల్లెటూరి అమ్మాయి పాత్రలో అందరి దృష్టిని ఆకట్టుకుంది. హోమ్ బౌండ్ సినిమాతో మరోసారి ఆకట్టుకున్న ఈమె.. పరమ్ సుందరి , సన్నీ సంస్కారీకి తులసీ కుమారి ఇలా పలు చిత్రాలలో నటించిన జాన్వి కపూర్ ప్రస్తుతం రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న పెద్ది సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది.. ఇందులో అచ్చియమ్మ అనే పాత్ర పోషిస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ సినిమాను జూన్ నెలలో విడుదల చేయబోతున్నారు.

# గ్లామర్ షోతో కవ్వించడంలో ప్రగ్య తర్వాతే

**టాలీవుడ్ ట్యాలెంటెడ్ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ తనదైన అందం గ్లామర్ షోతో కుర్రకారును కవ్వించడంలో ఎప్పుడూ ముందుంటుంది.**



టాలీవుడ్ ట్యాలెంటెడ్ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ తనదైన అందం- గ్లామర్ షోతో కుర్రకారును కవ్వించడంలో ఎప్పుడూ ముందుంటుంది. -కంచె- సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ సుందరి..ఆ తర్వాత బాలకృష్ణ సరసన -అఖండ- వంటి భారీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అయినా ఆశించిన స్థాయిలో అవకాశాలను దక్కించుకోవడంలో ప్రగ్య తడబడుతోంది. అయితే సోషల్ మీడియా వేదికగా తన గ్లామర్ పవర్ చూపిస్తూ ఫాలోయింగ్‌ను నిలబెట్టుకోవడంలో ప్రగ్యా తర్వాతే ఎవరైనా అనిపించు కుంటోంది.

తాజాగా ప్రగ్యా జైస్వాల్ ఇన్‌స్టాలో షేర్ చేసిన ఒక రీల్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. బ్లాక్ కలర్ హాఫ్ షోల్డర్ ఫ్రాక్ ధరించి ఈ బ్యూటీ ఇచ్చిన స్ట్రైకింగ్ ఫోజులు నెటిజన్ల మైండ్ బ్లాక్ చేస్తున్నాయి. ఈ డ్రెస్సులో ప్రగ్యా తన పర్ఫెక్ట్ బాడీ కర్వ్‌లను ప్రదర్శిస్తూ.. కెమెరా ముందు కిల్లింగ్ లుక్స్‌తో సెగలు పుట్టిస్తోంది. కేవలం అందం మాత్రమే కాకుండా ప్రగ్య క్యారీ చేసిన స్టైల్, ఫ్యాషన్ సెన్స్ ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.



ప్రస్తుతం ప్రగ్యాకు టాలీవుడ్‌లో కొత్త అవకాశాలు కొంతమేర తగ్గాయి. టాలీవుడ్ తర్వాత బాలీవుడ్‌లో పాగా వేయాలని ఈ బ్యూటీ గట్టిగానే కలలు కంది. హిందీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా ఎదగాలని ప్రయత్నాలు చేసినా.. అక్కడ కూడా తనకు ఆశించిన స్థాయిలో బ్రేక్ లభించలేదు. దీంతో కొంత నిరాశ చెందిన ప్రగ్య ఒక సెలబ్రిటీగా తనకున్న గుర్తింపును కాపాడుకుంటూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తోంది. సినిమాలు తక్కువగా ఉన్నా.. ప్రగ్యా జైస్వాల్ తన పాపులారిటీని క్యాష్ చేసుకుంటోంది. ప్రముఖ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. అప్పుడప్పుడు టీవీ ప్రకటనల్లో కనిపిస్తూ మంచిగానే ఆర్జిస్తోంది. గ్లామర్ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే కేవలం సినిమాలే కాదు... నిరంతరం వార్తల్లో ఉండటం కూడా ముఖ్యమని గ్రహించిన ఈ బ్యూటీ సోషల్ మీడియా వేదికగా ఫ్యాషన్ ప్రియులను అలరిస్తోంది. డ్రగ్స్ కేసు నుంచి ఇద్దరు టాప్ హీరోయిన్లు గ్రేట్ ఎస్కేప్! సోషల్ మీడియాలో తనకు ఉన్న ఫాలోయింగ్ తగ్గకుండా ప్రగ్యా ఎంతో జాగ్రత్త పడుతోంది. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్స్, ఫిట్‌నెస్ వీడియోలు ఇప్పుడు వైరల్ అవుతున్న ఈ బ్లాక్ డ్రెస్ ఫోటోలు చూస్తుంటే..త్వరలోనే ఏదో ఒక భారీ ప్రాజెక్టుతో మళ్ళీ వెండితెరపై మెరుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# స్టైలిష్ లుక్ లో తమన్నా.. ఇలా ఎప్పుడైనా చూశారా

**బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న తమన్నా భాటియా మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు.**



బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న తమన్నా భాటియా మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. షూటింగ్స్ తో బిజీగా ఉన్నప్పటికీ, అభిమానులతో టచ్ లో ఉండేందుకు ఆమె ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఫోటోలు, అభిప్రాయాలు పంచుకుంటూ వస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు, పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల జరిగిన అత్యంత ప్రభావవంతమైన యువ భారతీయులు 2026 అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న తమన్నా, ఆ ఎక్స్పీరియన్స్ ను అభిమానులతో పంచుకున్నారు. ఆ సందర్భంగా ఆమె రాసుకొచ్చిన ఎమోషనల్ కామెంట్స్ అందరి దృష్టి ఆకర్షిస్తున్నాయి. ఆ ఈవెంట్ లో ఉన్న ఎన్విరాన్మెంట్, సహచరుల మధ్య ఉన్న అనుబంధం తనకు ఎంతో ప్రత్యేకంగా అనిపించిందని పేర్కొంది. దీపావళికి హాట్ హాట్ అప్‌డేట్! 'ఆ రాత్రి ఇప్పటికీ నా మనసులో ఉంది. అందరూ ఒకరికి ఒకరు సపోర్ట్ చేస్తూ, నిజమైన ఆనందాన్ని పంచుకున్నారు. విభిన్న రంగాల్లో ఉన్న వ్యక్తుల ప్రయాణాలను చూసి గర్వంగా అనిపించింది' అని ఆమె తన పోస్ట్ లో తెలిపారు. సహచరులు ఒకరిని ఒకరు అభినందించుకోవడం, ఎంకరేజ్ చేసుకోవడం వంటి అంశాలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని వెల్లడించారు తమన్నా. అలాగే ఆ రోజు తాను ఎలా రెడీ అయ్యారో అమ్మడు వివరించారు. సాధారణంగా తొందరపడే తనకు, ఈసారి మాత్రం ప్రతి అంశాన్ని ఆస్వాదిస్తూ నెమ్మదిగా రెడీ అయ్యానని చెప్పింది. డ్రెస్సింగ్ నుంచి స్టైలింగ్ వరకు ప్రతి చిన్న విషయానికీ ఇంపార్టెన్స్ ఇచ్చినట్లు వెల్లడించింది. ఆ ప్రాసెస్ ను ఎంతో ఎంజాయ్ చేశానని తెలిపింది. ఆ ఈవెంట్ లో తమన్నా ధరించిన డ్రెస్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



బ్లూ కలర్ లో క్రేజీ చెక్స్ డిజైన్ తో ఉన్న ఆ అవుట్ ఫిట్ లో ఆమె చాలా స్టైలిష్ గా కనిపించింది. కేప్ తో కూడిన ఆ లుక్ లో పవర్, ప్లేఫుల్ నెస్ రెండూ కలిసినట్లు అనిపించిందని ఆమె పేర్కొంది. తన పర్సనాలిటీ రిఫ్లెక్ట్ చేసేలా ఆ లుక్ ఉండటం మరింత ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు తమన్నా. 'ఆ రోజు పూర్తిగా ఆనందంతో నిండిపోయింది. అలాంటి రోజులు తొందరగా ముగించకుండా ఆస్వాదించాలి. నిజమైన సెలబ్రేషన్ అంటే మనుషులతో కలిసి పంచుకునే ఆనందం' అంటూ తన భావాలను వ్యక్తం చేసింది. ఆ అనుభవం తనకు ఎంతో ప్రత్యేకమని, జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకంగా మిగిలిపోతుందని చెప్పింది. తమన్నా పోస్ట్ కు ఫ్యాన్స్ నుంచి సూపర్ వస్తోంది. ఆమె స్టైల్, ఆలోచనలు, క్యాప్షన్ ను ప్రశంసిస్తూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఆమె అవుట్ ఫిట్, ఫోటో షూట్ పై ప్రశంసల వర్షం కురుస్తోంది. సోషల్ మీడియాలో ఆమె ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇలా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటూ అభిమానులతో పంచుకుంటూ తమన్నా మరోసారి అందరి మనసులు గెలుచుకున్నారని చెప్పాలి.

# బుచ్చిబాబు స్ట్రాటజీకి చరణ్ డెడికేషన్ తోడైతే..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో రూపొందుతున్న పెద్ది చిత్రంపై అనౌన్స్మెంట్ నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో రూపొందుతున్న పెద్ది చిత్రంపై అనౌన్స్మెంట్ నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ఆ ప్రాజెక్టు గురించి ఇండస్ట్రీలో వినిపిస్తున్న మాట ఒకటే.. 'బుచ్చిబాబు స్ట్రాటజీకి చరణ్ డెడికేషన్ తోడైతే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ అవ్వడం ఖాయం' అన్నదే. నిజానికి ఉప్పెనతోనే వంద కోట్ల క్లబ్ లో చేరిన బుచ్చిబాబుకు ఇది రెండో చిత్రం. రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోతో అవకాశం రావడం విశేషం. ఆ అవకాశాన్ని యూజ్ చేసుకోవాలనే లక్ష్యంతో దర్శకుడు ఎంతో జాగ్రత్తగా ముందుకెళ్తున్నట్లు సమాచారం. సాధారణంగా స్టార్ హీరోల సినిమాలు కొన్నేళ్ల పాటు నిర్మాణ దశలో ఉండటం చూస్తుంటాం. అయితే పెద్ది మాత్రం దాదాపు ఏడాది కాలంలోనే షూటింగ్ పూర్తి దశకు చేరుకోవడం విశేషం. చిత్రీకరణ లాస్ట్ లో ఉన్నప్పటికీ, క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగిస్తున్నారు. రెండు సార్లు విడుదల వాయిదా పడినా, సినిమాపై ఎలాంటి నెగిటివ్ టాక్ రాకుండా దర్శకుడు ప్లానింగ్ మాత్రం సూపర్. ఈ క్రమంలో ఆయన స్ట్రాటజీ క్లియర్ గా కనిపిస్తోంది. ఇక రామ్ చరణ్ విషయానికి వస్తే, గత చిత్రం గేమ్ ఛేంజర్ నిరాశపరిచిన నేపథ్యంలో పెద్దితో గట్టి కమ్ బ్యాక్ ఇవ్వాలనే ప్లాన్ తో ఉన్నారు. అందుకే ఆయన కంప్లీట్ డెడికేషన్ తో పని చేస్తున్నట్లు తెలుస్తోంది. కొత్త లుక్, విభిన్న గెటప్ తో ప్రేక్షకుల ముందుకు రావడానికి కష్టపడుతున్నారు. అంతేకాకుండా, ఇతర ప్రాజెక్టులను పక్కనపెట్టి పెద్దిపైనే దృష్టి పెట్టడం ఆయన డెడికేషన్ ను చూపిస్తోంది. 1980ల నాటి ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే రా అండ్ రస్టిక్ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న పెద్దిలో రామ్ చరణ్ పహిల్వాన్ పాత్రలో కనిపించనుండగా, ఆయన సరసన జాన్వీ కపూర్ అచియమ్మగా నటిస్తున్నారు. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, బొమన్ ఇరానీ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. గ్రామీణ క్రీడ కుస్తీ చుట్టూ తిరిగే కథలో ఎమోషన్స్, విలేజ్ పాలిటిక్స్ ప్రధానంగా ఉండనున్నాయి. రామ్ చరణ్ తన పాత్ర కోసం ఉత్తరాంధ్ర యాసను ప్రత్యేకంగా నేర్చుకోవడం విశేషం. సుమారు రూ.400 కోట్ల భారీ బడ్జెట్ తో వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ నిర్మిస్తున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం, ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ చిత్రానికి మెయిన్ అసెట్స్. మొదట ఏప్రిల్ 30న విడుదల చేయాలని భావించిన ఆ చిత్రం, షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల కారణంగా వాయిదా పడింది. ఇప్పుడు జూన్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. మొత్తానికి, బుచ్చిబాబు స్ట్రాటజీకి రామ్ చరణ్ డెడికేషన్ కలిసొస్తే పెద్ది బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించే అవకాశాలు ఫుల్ గా ఉన్నాయి.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .